


# మనం
## ఖమ్మం
### భద్రాద్రి కొత్తగూడెం - మహబూబాబాద్
గురువారం | 09 | నవంబర్ | 2023 | పేజీలు : 14




## ఖమ్మం చరిత్రలో ఇన్ని నిధులు ఎప్పుడైనా వచ్చాయా..

### బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్

**ఖమ్మం, నవంబర్ 8(మనం బ్యూరో):** ఖమ్మం నియోజకవర్గ చరిత్రలో ఏనాడైనా మంత్రి పదవి వచ్చిందా.. ఇంత అభివృద్ధి జరిగిందా అని మంత్రి, బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ కుమార్ పేర్కొన్నారు. ఇక్కడ ఎమ్మెల్యే గా, మంత్రి గా ఉండటం వల్లే నేడు రూ.2500 కోట్ల రూపాయలు తీకురాగలిగామన్నారు. ఖమ్మం నగరం 48వ డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు అధ్వర్యంలో సారథి నగర్‌లో, 26వ డివిజన్ చర్చ్ కాంపౌండ్‌లో మేయర్ పునుకొల్లు నీరజ రాంబ్రహ్మం అధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో పువ్వాడ మాట్లాడారు. గడచిన 75ఏళ్లలో నగరంలో ఇంత అభివృద్ధిని ఏ పార్టీలు కూడా చేయలేదన్నారు. కేవలం రాజకీయ పార్టీల ప్రయోజనాల కోసమే వాడుకున్నారని విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చినంక సబ్బండ వర్గాల, ప్రజా అవసరాల కోసం అనేక వసతులు, సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. గడచిన 10ఏళ్లలో ఖమ్మం *14లో..*

# ఇల్లందు బిఆర్ఎస్‌కు బీటలు



**గార్లలో పలువురు మూకమ్మడి రాజీనామాలు**
**కాంగ్రెస్‌లో డివి చేరేందుకు రంగం సిద్ధం**
**హరిసింగ్ ఒంటెద్దు పోకడలతో విసిగిన క్యాడర్**
**కాంగ్రెస్ హవా వీస్తుండడంతో అటు వైపు మళ్లింపు**

**ఇల్లందు, నవంబర్ 8 (మనం న్యూస్):**
ఇల్లందు బిఆర్ఎస్‌కు బీటలు వారుతున్నాయి. ఇల్లందు నియోజకవర్గ పరిధిలో బుధవారం టిఆర్ఎస్ ప్రచార సభకు బయలుదేరిన హరిప్రియ నాయక్ కు అడుగడుగునా నల్ల జెండా నిరసనల తో అడ్డుకున్నారు. మాకేం చేసావ్, నీవల్ల మాకు ఏంటి మా వల్ల నువ్వు గెలిచావు మాకేం చేసావ్ అని నిలదీయడంతో అసహనానికి గురైన హరి ప్రియ నాయక్ టిఆర్ఎస్ కార్యకర్తలు ముందుకు సాగాలి అని చెప్పడంతో అడ్డుకున్న వారిని ఓ తరుణంలో విరుపక్షాల మధ్య తోపులాట జరిగింది. టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఎక్కువ మంది ఉండడంతో వారిని పక్కకు నెట్టి ప్రచారానికి ముందుకు సాగారు. ఇదే తరుణంలో ఇల్లందు నియోజకవర్గ పరిధిలోని గార్ల మండలంలో మూకుముడిగా బి ఆర్ ఎస్ పార్టీకి రాజీనామాలు చేశారు. జడ్పీటీసీ పిఏసిఎస్ చైర్మన్ ఆరుగురు సర్పంచులు 8 మంది సొసైటీ డైరెక్టర్ల తో సహా ఆరుగురు మాజీ సర్పంచులు 50 మందికి పైగా వార్డు మెంబర్లు టిఆర్ఎస్ పార్టీ నేతల ఒంటెద్దు పోకడలను నిరసిస్తూ మూకమ్మడి రాజీనామాలు చేశారు. రాజీనామా చేయటం ఒకటే కాక ప్రత్యర్థిగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ పార్టీలో చేరి డిఆర్ఎస్ ను నియోజకవర్గ పరిధిలో బీటలు వారే పరిస్థితి ఏర్పడింది అని రాజకీయ విశ్లేషకులు తమ అభిప్రాయాన్ని వ్యక్త పరుస్తున్నారు. ఇదే కాకుండా నియోజకవర్గ పరిధిలో మంగళవారం రాకపోయినా గూడెం గ్రామం నుండి గ్రామ గ్రామాలు కూడా టిఆర్ఎస్ పార్టీ న్యూ డెమోక్రసీ పార్టీల నుండి అధిక సంఖ్యలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పుకున్నారు. గార్ల నుండి బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఖమ్మంలో పొంగులేటి *14లో..*

### 25 రోజులు కష్టపడితే

# వచ్చేది ఇందిరమ్మ రాజ్యమే..

**- కాళేశ్వరం ప్రాజెక్టు పై నివేదిక ఇచ్చిన కూడా ఎందుకు మౌనంగా ఉన్నారు..**
**- కేంద్ర ప్రభుత్వానికి ప్రశ్న**
**- విలేకరుల సమావేశంలో మాజీ ఎంపీ, పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**ఖమ్మం, నవంబర్ 8(మనం బ్యూరో):** కాంగ్రెస్ అభిమానులు, కార్యకర్తలు ఇంకా 25 రోజులు కష్టపడితే వచ్చేది మన రాజ్యమే.. ఇందిరమ్మ రాజ్యమే అని మాజీ ఎంపీ, పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం పొంగులేటి శ్రీనివాసరెడ్డి నివాస గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు... ఎవరు ఎన్ని బెదిరింపులు, కేసులు నమోదు చేసిన కాంగ్రెస్ పార్టీలో భయపడే వారు ఎవరు లేరని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి బయటకు వచ్చిన కేంద్ర ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉన్నారో చెప్పాలని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు గురించి ప్రజలకు గొప్పలు చెప్పిన రూపశిల్పి కేసీఆర్ ప్రభుత్వం చేసిన అవినీతి పై దర్యాప్తు సంస్థలు నివేదికలు ఇచ్చిన కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోందో ప్రజలకు చెప్పాలన్నారు. రాబోయే రోజుల్లో వర్షాలు, వరదలు వస్తే కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయే ప్రమాదం ఉందని నివేదికలో ఉందన్నారు. ఇంత ప్రమాదం ఉంటే ఎందుకు



చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. రేపు కాళేశ్వరం ప్రాజెక్టు తో ప్రజల ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరిగిన తర్వాత స్పందిస్తారా అంటూ ప్రశ్నించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు రూపకల్ప కేసీఆర్ అందులో భాదితులపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఎన్నికల్లో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బోర్డర్లో సైనికులు పనిచేసే విధంగా పని చేయాలన్నారు.



## అవినీతి, అరాచక, పోలీస్ రాజ్యం నడుస్తోంది...

### రోడ్‌షోలో ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు

**ఖమ్మం, నవంబర్ 8(మనం బ్యూరో):** అటు రాష్ట్రంలో ఇటు ఖమ్మం నగరంలో అవినీతి, అరాచక, పోలీసు రాజ్యం నడుస్తోందని మాజీ మంత్రి, ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం ఉదయం 23, 24, 26 డివిజన్ల కాంగ్రెస్ పార్టీ నాయకుల అధ్వర్యంలో తుమ్మల నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో తుమ్మల మాట్లాడుతూ అక్రమ సంపాదన కోసం భూ కబ్జాలు, బెదిరింపులు, మట్టి గుట్టలు, ఇసుక మాఫియా నుండి మొదలు చివరకు చిన్న పిల్లల భవిష్యత్తును ఆగం చేసే గంజాయి, డ్రగ్స్, గుట్కా లాంటి మాఫియాను కూడా ప్రోత్సాహించే దుర్మార్గపు పరిస్థితులు నెలకొన్నాయన్నారు. అందుకే అలాంటి *14లో..*

# బాణోత్ మదన్ లాల్ గ నామినేషన్ విజయవంతం చేయండి

**వైరా, నవంబర్ 8(మనం న్యూస్):** వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ శుక్రవారం వైరా లో నామినేషన్ దాఖలు చేస్తున్నారని బీఆర్యస్ మండల పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, మద్దెల రవి తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఈ నామినేషన్ కార్యక్రమంలో వైరా కొనిజర్ల ఏన్కూరు జూలూరుపాడు కారేపల్లి మండలాల్లోని బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఉదయం 11 గంటలకు వైరా లోని క్యాంపు కార్యాలయానికి చేరుకోవాలని, మధ్యాహ్నం రెండు గంటలకు మదన్ లాల్ నామినేషన్ వేయడం జరుగుతుందన్నారు. ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ కేసీఆర్ సంక్షేమ పథకాలను వివరించి కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి అయ్యేవిధంగా బీఆర్ఎస్ కారు గుర్తుపై ఓటు వేసి మదన్ లాల్ ను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలోమున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీత రాములు,దిశ కమిటీ సభ్యులు కట్టా క్రిష్ణార్జునరావు,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పసుపులేటి మోహనరావు,సమన్వయ కర్త బోయినపల్లి క్రిష్ణా మూర్తి, వర్తక సంఘం అధ్యక్షులు కౌన్సిలర్ వనమా విశ్వేశరావు, జిల్లా నాయకులు డాక్టర్ కాపా మురళి క్రిష్ణా,జడ్పీటీసీ నంబురి కనకదుర్గ,,కౌన్సిలర్ డాక్టర్ కోటయ్య,కౌన్సిలర్ చాల్లగొండ నాగేశ్వరరావు,లాగడపాటి ప్రభాకర్, జిల్లా పరిషత్ కో ఆప్షన్స్ సభ్యుడు లాల్ మహ్మద్,రామాలయం చైర్మన్ మిట్టపల్లి సత్యం బాబు,మొరంపుడి ప్రసాద్,మాదినేని ప్రసాద్ ,మొరంపుడి బాబు రావు,దోంతేబోయన వెంకటేశ్వరు ,,నూకల వాసు,మరికంటి శివ,ఏదునూరి శ్రీనివాస్ రావు,దొంతేబోయన గోపి, కామినేని శ్రీనివాస్ రావు,మున్సిపాలిటీ కో ఆప్షన్స్ సభ్యుడు బిబా,తాడికమళ్ళ నాగేశ్వరరావు,సాదం రామారావు,దాసరి శ్రీనివాస్ రావు,కొణతాల పల్లి సుబ్బారావు,ఉయ్యూరి రమ క్రిష్ణా, మేరుగు రత్న రాజు,ముల దుర్గా ప్రసాద్,పణీతీ సురేష్,మడుపల్లి క్రిష్ణా,వీలాసాగరం నరేష్,నారపోగు కిరణ్,నల్లగొండ నాని,గోరంట్ల చందు,శివ తదితరులు పాల్గొన్నారు.



# 6వ వార్డులో బిఆర్ఎస్ ప్రచారం

**వైరా, నవంబర్ 8(మనం న్యూస్):** వైరా మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో గురువారం వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ విజయాన్ని కాంక్షిస్తూ గడపగడపకు కేసిఆర్ భరోసా తో ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్ళిన బీఆర్ఎస్ నాయకులు కేసిఆర్ సంక్షేమం గురించి వివరిస్తూ తెలంగాణ రాకముందు ఏ విధంగా అభివృద్ధి ఉంది ,తెలంగాణ ఏర్పడిన తర్వాత అభివృద్ధి ఏ విధంగా ఉందో ఒకసారి ఆలోచించాలి అన్నారు, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ నిరంతరం శ్రమిస్తున్నారని అన్ని వర్గాల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి దే అన్నారు .కేసీఆర్ ఆశీస్సులతో వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బానోత్ మదన్ లాల్ కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలోమున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీత రాములు,దిశ కమిటీ సభ్యులు కట్టా క్రిష్ణార్జునరావు,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పసుపులేటి మోహనరావు,సమన్వయ కర్త బోయినపల్లి క్రిష్ణా మూర్తి, వర్తక సంఘం అధ్యక్షులు కౌన్సిలర్ వనమా విశ్వేశరావు, జిల్లా నాయకులు డాక్టర్ కాపా మురళి క్రిష్ణా,కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్,కౌన్సిలర్ డాక్టర్ కోటయ్య,కౌన్సిలర్ చాల్లగొండ నాగేశ్వరరావు,లాగడపాటి ప్రభాకర్, జిల్లా పరిషత్ కో ఆప్షన్స్ సభ్యుడు లాల్ మహ్మద్,రామాలయం చైర్మన్ మిట్టపల్లి సత్యం బాబు,మొరంపుడి ప్రసాద్, మాదినేని ప్రసాద్ ,మొరంపుడి బాబు రావు,దోంతేబోయన వెంకటేశ్వర్లు,నూకల వాసు,మరికంటి శివ,ఏదునూరి శ్రీనివాస్ రావు,దొంతేబోయన గోపి, కామినేని శ్రీనివాస్ రావు,మున్సిపాలిటీ కో ఆప్షన్స్ సభ్యుడు బిబా,ఉండ్ర శ్యామ్ బాబు,తాడిక మళ్ళ నాగేశ్వరరావు,తడికమళ్ళ నాగేశ్వరరావు, చింతలపూడి వెంకటేశ్వరరావు,దాసరి శ్రీనివాస్ రావు,కొణతాల పల్లి సుబ్బారావు,ఉయ్యూరి రమ క్రిష్ణా, మేరుగు రత్న రాజు,ముల దుర్గా ప్రసాద్,పణీతీ సురేష్,మడుపల్లి క్రిష్ణా,వీలాసాగరం నరేష్,నారపోగు కిరణ్,నల్లగొండ నాని,గోరంట్ల చందు,శివ తదితరులు పాల్గొన్నారు.



# రేవంతన్న పుట్టిన రోజు వేడుక

**ఖమ్మం రూరల్, నవంబర్ 8(మనం న్యూస్):** టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా సాయి గణేష్ నగర్ లోని కాంగ్రెస్ పాలేరు నియోజకవర్గ కార్యాలయంలో కేక్ కటింగ్ వేడుకను బుధవారం నిర్వహించారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేశారు. వేడుకలో కాంగ్రెస్ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షుడు కళ్లెం వెంకటరెడ్డి, నాయకులు కన్నేటి వెంకన్న, శ్రీనివాస్, బోడ వెంకన్న, రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ లో చేరిన నేలపట్ల సర్పంచ్

– 50 సీపీఎం కుటుంబాలు చేరిక



**కూసుమంచి, నవంబర్ 8(మనం న్యూస్):** మండలంలోని నేలపట్ల గ్రామ సీపీఎం సర్పంచ్ రెంటాల ధనమ్మ ఆ పార్టీని వీడి కాంగ్రెస్ గూటికి చేరారు. ఆమెతోపాటు మాజీ ఎంపీటీసీ, వార్డు సభ్యుడు సహా 50కుటుంబాల వారికి బుధవారం కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి నేలపట్ల వెళ్లి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. రెండు పర్యాయాల బీ ఆర్ఎస్ పాలన నచ్చక శీనన్న వెంట నిలిచిన మీ అందరికీ అండగా ఉంటామని అభయమిచ్చారు. ఇంకా కాంగ్రెస్లో చేరిన వారిలో మాజీ ఎంపిటిసి రెంటాల శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ పాలకుర్తి వీరబాబు, వార్డు సభ్యుడు వార వీరభద్రం, నీటి సంఘం చైర్మన్ నూకల బాబు, తుడుం కోటయ్య, ప్రభాకర్ రావు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బజ్జూరి వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ జూపల్లి గోపాలరావు, నాయకులు హఫీరుద్దీన్, జొన్నలగడ్డ రవి, రామిరెడ్డి పాల్గొన్నారు.

# రేగులతండాలో బీఆర్ఎస్ కు బాయ్.. బాయ్

– పొంగులేటి ప్రసాద్ రెడ్డి సమక్షంలో 70 కుటుంబాలు కాంగ్రెస్ లో చేరిక



**ఖమ్మం రూరల్, నవంబర్ 8(మనం న్యూస్):** మండలంలోని రేగుల తండాలో 70 కుటుంబాల వారు బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్లో చేరారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి బుధవారం వీరికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. సీపీఐ తో ఆత్మీయ సమావేశా.. : రేగుల తండాలో సీపీఐ, కాంగ్రెస్ ఆత్మీయ సమావేశంలో పొాగులేటి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. చందాలు, దందాల పాలనకు చరమగీతం పాడుదాం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కళ్లెం వెంకటరెడ్డి, కన్నే టి వెంకన్న, మద్ది మల్లారెడ్డి, వీరారెడ్డి, దరావత్ బాబు, గుడిసె నాగేశ్వరరావు, సంతూ, ఏలూరు భాస్కరరావు, ఎర్రబోయిన వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ధర్మతండా నుంచి కాంగ్రెస్ లో చేరిక

పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో చేరిన గిరిజనులు



**కూసుమంచి, నవంబర్ 8(మనం న్యూస్):** కూసుమంచి మండలం ధర్మతండా గ్రామపంచాయతీకి చెందిన కొందరు నాయకులు కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ పార్టీ గిరిజన సంఘం మండల కార్యదర్శి దరావత్ సురబీ నాయక్, వడ్తియా నాగేశ్వరరావు, జర్పుల రాజా పలు కుటుంబాలకు చెందిన వారు క్లస్టర్ ఇంచార్జ్ పెంద్ర అంజయ్య, కూసుమంచి ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, మాజీ సర్పంచ్ గుండా దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరగా మాజీ ఎంపీ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బానోతు కళావతి, రామోజీ, సుమన్, సురేష్, నాగేశ్వరరావు, జర్పుల మదిన్, చందు తదితరులు పాల్గొన్నారు.

# భట్టి కి ప్రచారం చేయాలంటే యాక్టర్లు, యాంకర్లు కావాలి

## మధిర బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్ రాజ్



**ముదిగొండ, నవంబర్ 8(మనం న్యూస్):** మీకే గ్యారెంటీ లేదు, మీ గ్యారెంటీలను ఎవరు నమ్మడం లేదు అని లింగాల కమల్ రాజ్ అన్నారు. శాసనసభ ఎన్నికల నేపథ్యంలో మండల పరిధిలోని ఎడవెల్లి గ్రామం నుంచి బుధవారం ఆయన ప్రచారం ప్రారంభించారు. మొదట యడవల్లి గ్రామంలోని యోగానంద నరసింహస్వామి. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. తరువాత యడవల్లి తో పాటు ఎడవల్లి లక్ష్మీపురం, మేడేపల్లి, ధనియాల గూడెం, కట్టకూరు, సీతారాంపురం, మాదాపురం, వెంకటాపురం, గోకినేపల్లి గ్రామాలలో అశేష జన వాహిని గా తరలిన ప్రజలతో ప్రచార రథంపై తిరుగుతూ ప్రజలను ఓటు అభ్యర్థించారు. ఆ తరువాత ఆయా గ్రామాలలో మాట్లాడుతూ.. ఈ ప్రాంతం నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన వ్యక్తి ఇక్కడ అభివృద్ధిని గాలికి వదిలేశాడని, మధిర ఎమ్మెల్యే భట్టి విక్రమార్కుని ఉద్దేశించి అన్నారు. నియోజకవర్గంలోని సమస్యల పట్ల ఏరోజైనా నువ్వు ముఖ్యమంత్రి దగ్గర ప్రస్తావించావా అని ప్రశ్నించారు. గ్రామాలలో తట్టెడు మట్టి కూడా ఎత్తలేదు అని మాట్లాడిన నువ్వు సమస్యల పరిష్కారం కోసం ఏం చేసావ్ అన్నారు. గెలిచాక హైదరాబాద్, ఢిల్లీ చక్కర్లు కొట్టడం తప్ప నువ్వు చేసింది ఏమిటి అన్నారు. తాను వ్యక్తిగతంగా విమర్శలకు ఏ రోజు దిగనని, అవతల వారు మాట్లాడారు కాబట్టి తాను మాట్లాడవలసి వస్తుందని పేర్కొన్నారు. పెద్ద పదవి తెచ్చుకొని ఢిల్లీ నాయకులకు ఊడిగం చేయాలని ప్రయత్నించడం తప్ప నువ్వు చేసేది ఏమీ లేదన్నారు. నా రాజకీయం గురించి నువ్వు మాట్లాడుతున్నావని, మల్లు అనంత రాములు చనిపోకముందు నువ్వు ఎక్కడ ఉన్నావని ప్రశ్నించారు. నీకు రాజకీయాలంటే ఏందో తెలియని రోజుల్లోనే నేను ఎంపీపీ అయ్యానని, విద్యార్థి దశ నుంచి చురుగ్గా రాజకీయాల్లో ఉంటూ ప్రజా సమస్యలపై గల మెత్తానన్నారు. తాము అమలు చేస్తున్న ఏ పథకం గురించి అయినా మాట్లాడే హక్కు మాకు మాత్రమే ఉందన్నారు. పదవి ఉందనే అహంకారంతో నువ్వు మాట్లాడుతున్నావ్ తప్ప ప్రజలపై నీకు ఎలాంటి చిత్తశుద్ధి లేదన్నారు. సినిమా యాక్టర్లని, టీవీ యాంకర్లను తెచ్చుకొని నువ్వు ప్రచారం చేస్తున్నావని, నా మీద నువ్వు సులువుగా గెలిచేటట్లయితే ఇంత ఆర్భాటం ఎందుకు అన్నారు. నువ్వు 15 ఏళ్లలో చేయలేని అభివృద్ధి తాను ఎమ్మెల్యే కాకపోయినా చేశానన్నారు. ఎన్నికల ప్రచారం అని మొదలుపెడితే, విజయోత్సవ ర్యాలీగా మారిందని అన్నారు. కేసీఆర్ మూడోసారి సీఎం కావడం పక్కా అని అన్నారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్, మధిర నియోజకవర్గ ఇన్చార్జ్ కొండబాల కోటేశ్వరరావు, ఎంపీపీ సామినేని హరిప్రసాద్,జెడ్పీటీసీ పసుపులేటి దుర్గ, మండల అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, మండల నాయకులు పసుపులేటి వెంకట్, ఎర్ర వెంకన్న, పోట్ల ప్రసాద్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నేటి తమ్మినేని నామినేషన్ కు కదం తొక్కనున్న ఎర్రదండు



**నేలకొండపల్లి, నవంబర్ 8(మనం న్యూస్):** పాలేరు అసెంబ్లీ సీపీఐ(ఎం) అభ్యర్థి తమ్మినేని వీరభద్రం విజయాన్ని కాంక్షిస్తూ బుధవారం మండల వ్యాప్తంగా పార్టీ గ్రామ శాఖల ఆధ్వర్యంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో డబ్బు, అవకాశవాద రాజకీయాలను తిప్పి కొడుతూ ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాడుతున్న సిపిఐ(ఎం) అభ్యర్థులను సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా నాయకులు గొడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి వర్గ సభ్యులు పగిడికత్తుల నాగేశ్వరరావు మాట్లాడుతూ నేటి బూర్జువా పార్టీలు ప్రజాస్వామ్య విలువలను భారత రాజ్యాంగాన్ని భ్రష్టు పట్టించేలా రాజకీయాలను కలుషితం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ స్వార్థం, స్వలాభం కోసం డబ్బు అవకాశవాద రాజకీయాలను ప్రోత్సహిస్తూ ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా భావించి వారు వెన్నంటే ఉంటూ ఉద్యమిస్తున్న కమ్యూనిస్టు అభ్యర్థులను ఓటు అనే ఆయుధంతో చట్టసభలకు పంపించాలన్నారు. తద్వారా చట్టసభలలో ప్రజావాణి వినిపించేందుకు పేదలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించుకునేందుకు సహకరించాలన్నారు. నేడు పాలేరు, ఖమ్మం సిపిఎం అభ్యర్థులు తమ్మినేని వీరభద్రం, ఎర్ర శ్రీకాంత్ నామినేషన్ కార్యక్రమం సందర్భంగా ఖమ్మంలోని పెవిలియన్ గ్రౌండ్లో జరిగే భారీ బహిరంగ సభకు ప్రజలు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి, ఏటుకూరి రామారావు, రచ్చ నరసింహారావు, రాసాల కనకయ్య, దుగ్గి వెంకటేశ్వర్లు, మారుతి కొండలరావు, కట్టెకోల వెంకన్న, ఎడ్ల తిరుపతిరావు, డేగల వెంకటేశ్వరరావు, బండి రామ్మూర్తి, గాదే వెంకటేశ్వర్లు, గురజాల వెంకటేశ్వర్లు, ఉపేందర్ పాల్గొన్నారు.

# వీరాస్వామి మృతికి ఎంపీ నామ ఘన నివాళి

## నాగరాజు కుటుంబానికి నామ పరామర్శ



**కల్లూరు టౌన్, నవంబర్ 08(మనం న్యూస్):** బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు వ్యక్తి గత సహాయకులు (పి.ఏ) జి. నాగరాజు తండ్రి గోపాలం వీరస్వామి(మాజీ ఆర్మీ) ఇటీవల వారి స్వగ్రామం కల్లూరు లో మృతి చెందగా, బుధవారం జరిగిన దశ దిన కర్మ కార్యక్రమంలో ఎంపీ నామ నాగేశ్వరరావు పాల్గొని, వీరాస్వామి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులు నాగరాజు, ప్రవీణ్ తదితరులను పరామర్శించి, వారిని ఓదార్చి, తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, జిల్లా ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్ ,పార్టీ వైరా మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, రమేష్, పార్టీ నాయకులు పోలోజు సుధాకరా చారి ,నామ సతీష్, ఉబ్బన ప్రభాకర్, దామాల రాజు, ఎంపిపి పూర్ణయ్య, నామ సేవా సమితి నుంచి పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, రేగళ్ల కృష్ణ ప్రసాద్ ,మునిగంటి భార్గవ్, తదితరులు పాల్గొన్నార

# బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి

## – పొంగులేటి సమక్షంలో చేరిక



**నేలకొండపల్లి, నవంబర్ 8(మనం న్యూస్):** నేలకొండపల్లి బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు మాజీ ప్రజాప్రతినిధులు ఆ పార్టీకి రాజీనామా చేసి పాలేరు నియోజకవర్గ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. నేలకొండపల్లి పట్టణం మాజీ ఉప సర్పంచ్ రాజపుత్ర శ్రీనివాస సింగ్, మాజీ వార్డు మెంబర్లు కైలాసపు వెంకటేశ్వర్లు, మన్నె రవి, నాయకులు మోర పుల్లయ్యలకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వంగవీటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. పార్టీలో చేరిన వారందరికీ సముచిత ప్రాధాన్యత కల్పిస్తామని పొంగులేటి హామీ ఇచ్చారు.

## త్రో బాల్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన నవదీప్



**ఖమ్మం, నవంబర్ 8(మనం న్యూస్):** ఖమ్మం లోని సర్దార్ పటేల్ స్టేడియంలో గత కొన్ని రోజులుగా జరుగుతున్న జిల్లా స్థాయి ఆటల పోటిలలో మహాత్మా జ్యోతిభా పూలే గురుకుల పాఠశాల (బాలురు వైరా ) లో చదువుతున్న విద్యార్థి జు. నవదీప్ త్రో బాల్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఈ నెల 19 న జనగామ లో జరగబోవు స్టేట్ లెవెల్ (అండర్– 17) ఆటల పోటిల్లో పాల్గొనేందుకు అర్హత సాధించాడు. ఈ సందర్భంగా విద్యార్థికి ఆర్‌సిఓ అంజలి , ప్రిన్సిపాల్ మల్లయ్య , పిఇటి రవి, ఏటిపి జాహెదా, డిప్యూటీ వార్డెన్ లక్ష్మినారాయణ ఇతర ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.

## వెంకట నరసింహాచారికి గౌరవ డాక్టరేట్




**ఖమ్మం, నవంబర్ 8(మనం న్యూస్):** నగరానికి చెందిన రిటైర్డ్ హెడ్మాస్టర్ , జ్యోతిష్య బ్రహ్మ చిట్టోజు వెంకట నరసింహ చారి కి జ్యోతిష్యంలో గౌరవ డాక్టరేట్ లభించింది. ఢిల్లీ ఫరీదాబాద్ లోని మ్యాజిక్ అండ్ ఆర్ట్ యూనివర్సిటీ వారు వెంకట నరసింహాచారికి గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేశారు. గత 20 సంవత్సరాలుగా జ్యోతిష్యంలో, వాస్తులో విశేష సేవలు అందించినందుకు గాను ఈ డాక్టరేట్ను అందించారు. ముదిగొండ మండలం వల్లభి గ్రామం లో జన్మించిన చిట్టోజు వెంకట నరసింహ చారి హిందీ ఉపాధ్యాయుడిగా, హెడ్మాస్టర్ గా పనిచేసి పదవీ విరమణ చేసి పలు పురస్కారాలు అందుకున్నారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడుగా , రాష్ట్ర, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడిగా పురస్కారాలు పొందిన వెంకట నరసింహ చారి జ్యోతిష్యంలో మూడు అవార్డులు, వాస్తులో రెండు అవార్డులు, నాలుగు బిరుదులతో గౌరవాన్ని పొందారు. గౌరవ డాక్టరేట్ పొందిన వెంకట నరసింహ చారిని డాక్టర్ చక్రిస్ స్కూల్ కరస్పాండెంట్ సిహెచ్. చక్రధర్, డైరెక్టర్లు, ఉపాధ్యాయులు బుధవారం అభినందించారు. తమ పాఠశాల చైర్మన్ వెంకట నరసింహాచారికి గౌరవ డాక్టరేట్ అందుకోవడం పట్ల చక్రిస్ స్కూల్ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

# ఘనంగా ఆర్జేసి కృష్ణ పుట్టిన రోజు వేడుకలు

### ...అతిథిగా హాజరైన మంత్రి పువ్వాడ

**ఖమ్మం, నవంబర్ 8(మనం న్యూస్):** యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్, బి.ఆర్.యస్. పార్టీ సీనియర్ నాయకులు, అసెంబ్లీ ఎన్నికల జిల్లా సమన్వయ కర్త గుండాల కృష్ణ జన్మదిన వేడుకలు బుధవారం కళాశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రవాణాశాఖామంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హాజరై కృష్ణతో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతనం ఆయన మాట్లాడుతూ ఐటి రంగంలో బెంగుళూరు తరువాత హైదరాబాదు రెండవ స్థానంలో నిలిచిందన్నారు. ఖమ్మం నగరాన్ని ఆస్థానానికి తీసుకువ చ్చేలా తాను కృషి చేస్తున్నానని తెలిపారు. నాణ్యమైన విద్యకు ఖమ్మం యస్.బి.ఐ.టి కళాశాల చక్కటి చిరునామాగా వివరించారు. రాష్ట్రంలో ఐటి రంగాన్ని దూసుకుపోయేలా కె.టి.ఆర్. నాయకత్వంలో ప్రభుత్వం కృషి చేస్తుంన్నారు. దీని వల్లనే ఖమ్మంతో పాటు పలు నగరాలలో, పట్టణాలలో ఐటి హబ్లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కె.సి.ఆర్. ఆధ్వర్యంలో పురపాలక శాఖా మంత్రి కె.టి.ఆర్. నాయకత్వంలో రాష్ట్ర మంత్రి స్థానిక ఎమ్.ఎల్.ఎ గా తాను ఖమ్మం నగరంలో దశాబ్ద కాలం క్రితం వరకు జరగని అభివృద్ధిని తాను ఎమ్.ఎల్.ఎ గా. మంత్రి గా భాద్యతలు స్వీకరించిన నాటి నుండి చేపించడం జరిగిందని తెలిపారు. అబ్దుల్ కలామ్ చెప్పిన విధంగా కలలు కనాలని కాని వాటిని సాధించేందుకు సరైన మార్గంలో ప్రయాణించాలన్నారు. అదే విధంగా దేశ భవిష్యత్తు కోసం శ్రీ అబివృద్ధిని చేసే నాయకులను ఎన్నుకోవాలని సూచించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలలో 'ఖమ్మం నియోజక వర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను గెలిపిస్తే ఖమ్మాన్ని నేటి తరానికి చెందిన యువతకు మరిన్ని సౌకర్యాలు కల్పించేలా తయారు చేస్తానని స్పష్టం చేసారు.ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డ్ఛా జి. ధాత్రి, ప్రిన్సిపల్ డ్ఛా జి. రాజ్కుమార్, వైస్ ప్రిన్సిపల్ డ్ఛా అమిత్ బింధాజ్, ఎకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డ్ఛా ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డ్ఛా జె. రవీంద్రబాబు, డా యస్. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




# మాయమాటల్లో తప్ప చేతుల లేని కెసిఆర్

### బిఆర్ఎస్ బిజెపి మధ్య ఫెవికాల్ బంధం
### పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**నేలకొండపల్లి, నవంబర్ 8(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ మాయమాటలతో ప్రజలను నిత్యం మోసం చేయడం తప్ప చేతల్లో చేసిన అభివృద్ధి శూన్యమని పాలేరు అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం మండలంలోని భైరవునిపల్లి, అజయ్ తండా, చెరువుమాదారం గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని ఆయన విస్తృతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు డబ్బు వాయిద్యాలు, కోలాట నృత్యాలు, పూలమాలలతో ఎదురేగి పొంగులేటికి ఘన స్వాగతం పలికారు. వివిధ పార్టీలకు చెందిన వారు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో కండువా కప్పి వారిని ఆహ్వానించారు. అనంతరం జరిగిన ఎన్నికల సభలలో ఆయన మాట్లాడుతూ పోరాడి ప్రాణ త్యాగాలతో సాధించుకున్న తెలంగాణా రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఏ ఒక్కరికి ఉద్యోగం రాలేదని కేవలం ఒకే ఒక్క కల్వకుంట్ల కుటుంభం మాత్రమే సంపూర్ణంగా లబ్ది పొందిందని విమర్శించారు. రెండు పర్యాయాలు కూడా తెలంగాణా ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకుండా నిలువునా మోసం చేశారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం నాణ్యత లోపాలతో కుంగిపోతున్న డ్యాములు కడుతున్న కేంద్ర ప్రభుత్వం సంబంధిత అధికారులను కనీసం ప్రశ్నించకపోవడం దారుణమన్నారు. బీజేపీ తమ సభలలో అధికార బీఆర్ఎస్ ని తప్పుపడుతున్నట్లుగా మాట్లాడటం తప్ప ఆధారాలతో దొరికిన మౌనం వహించడం పట్ల పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. దీనిని బట్టే బిఆర్ఎస్ బిజెపిల మధ్య ఉన్నది ఫెవికాల్ బంధంగా అర్థమవుతుందన్నారు. బయట తిట్టుకుంటారే తప్ప లోపల ఒకరినొకరు హత్తుకుంటారన్నారు. ధనిక రాష్ట్రాన్ని ఐదు లక్షల కోట్ల అప్పుల్లోకి తీసుకుపోయిన ఘనుడు మన ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. డబ్బులు వెదజల్లి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని కలలు కంటున్నాడని ఆ కలలు నెరవేరే కాలం చెల్లిపోయిందన్నారు. ఇందిరమ్మ పాలన కావాలా దోపిడీ దొంగల పాలన కావాలా ప్రజలు ఆలోచించుకోవాలన్నారు. ఇందిరమ్మ రాజ్యం కావాలంటే మీరందరూ హస్తం గుర్తుకు ఓటేసి మీ శ్రీనన్నను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి నాయకులు రాయల నాగేశ్వరరావు, చరణ్ రెడ్డి, మద్దినేని బేబీ స్వర్ణకుమారి, శాఖమూరి రమేష్, నెల్లూరి భద్రయ్య, వెన్నపూసల సీతారాములు, వేగినాటి లక్ష్మీ నరసయ్య, కొడాలి గోవిందరావు, ఈఊరి శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ ఈఊరి సుజాత, కొమ్మూరి నరేష్, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజని, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాలేరు బిఆర్ఎస్ అభ్యర్థి కందాళ నామినేషన్

**ఖమ్మం రూరల్, నవంబర్ 8(మనం న్యూస్):** పాలేరు బిఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డి బుధవారం నామినేషన్ వేశారు. ఖమ్మం సాయి గణేష్ నగర్ క్యాంప్ కార్యాలయం లోని నివాసం నుండి బయల్దేరి మారెమ్మ తల్లి దేవాలయం వద్దకు వెళ్లారు. దేవాలయం దర్శించుకున్న అనంతరం నామినేషన్ దాఖలు చేశారు. ఖమ్మం రూరల్ తహసీల్దార్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేశారు. ఆయన వెంట ఎంపీ నామా నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే బాణోత్ చంద్రావతి, జడ్పీ వైస్ చైర్ పర్సన్ మరికంటి ధనలక్ష్మి , 60వ డివిజన్ కార్పోరేటర్ నిరంజన్, కందాళ దీపిక తదితరులు ఉన్నారు.




### నేడు పొంగులేటి శ్రీనివాసరెడ్డి నామినేషన్
**- నాయుడు పేట జంక్షన్ నుంచి కాల్వొడ్డు వరకు ర్యాలీ**



**ఖమ్మం, నవంబర్ 8(మనం న్యూస్):** తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు నియోజక వర్గ కాంగ్రెస్ అభ్యర్థి గా గురువారం నామినేషన్ ను దాఖలు చేయనున్నారు. ఈ మేరకు పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ తుంబూరు దయాకర్ రెడ్డి బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఉదయం 11గంటలకు ఖమ్మం రూరల్ మండలంలోని నాయుడు పేట జంక్షన్ నుంచి కాల్వొడ్డు వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, అభిమానులు, కార్యకర్తలతో పాటు సీపీఐ శ్రేణులతో కలిసి నడుచుకుంటూ ర్యాలీ గా వెళ్లి పాలేరు నియోజక వర్గ ఆర్వో కార్యాలయంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి నామినేషన్ దాఖలు చేస్తారని తెలిపారు. కావున కాంగ్రెస్, సీపీఐ శ్రేణులు పెద్దఎత్తున హాజరై నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

### మల్లు భట్టి విక్రమార్క మొదటి నామినేషన్ పత్రాలను దాఖలు చేసిన సూరం శెట్టి నాగభూషణం



**మధిర, నవంబర్8(మనం న్యూస్):** మధిర నియోజకవర్గ శాసనసభ స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క మొదటి నామినేషన్ పత్రాలను మధిర తహసిల్దార్ కార్యాలయంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జెడ్పిటిసి సూరం శెట్టి నాగభూషణం, నాయుడు సత్యం చేతుల మీదుగా దాఖలు చేశారు. మరొక సెట్ నామినేషన్ను స్వయంగా సీఎల్పీ నేత మల్లు బట్టి విక్రమార్క గురువారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. అనంతరం భారీ బహిరంగ సభ నిర్వహించినారు.

### జిల్లా అధికారిని కలిసిన మత్స్యకారులు
**ఎన్నికల కోడ్ తర్వాత సమస్యను పరిష్కరిస్తానని హామీ**



**కారేపల్లి రూరల్, నవంబర్ 8(వ ఎనం న్యూస్) :** తమను అన్యాయంగా సొసైటీ నుంచి తొలగించారని, తమను తిరిగి సొసైటీలోకి చేర్చుకోవాలని కోరుతూ మండల పరిధిలోని గేటుకారేపల్లి, రామకృష్ణాపురం పరిసర ప్రాంతాలలోని చెరువులు, కుంటలకు చెందిన మత్యకారులు జిల్లా ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షుడు తురక నారాయణ ఆధ్వర్యంలో బుధవారం ఖమ్మం జిల్లా మత్స్యశాఖ ఏడీ ఆంజనేయులును కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షుడు తురక నారాయణ మాట్లాడుతూ ఇటీవల కాలంలో సింగరేణి మండల తాసిల్దార్ కు తమ సమస్యను లిఖితపూర్వకంగా విన్నవించామని, త్వరగా తమ సొసైటీ సభ్యులుగా చేర్చుకోవాలని కోరామన్నారు. చెరువులే జీవనాధారం గా బ్రతుకుతున్న తమకు చెరువుల్లో సభ్యత్వం లేకపోవడంతో జీవనం దుబ్బరంగా మారిందని త్వరగా సమస్యను పరిష్కరించాలని కోరామన్నారు. ఎన్నికల కోడ్ ఉన్నందున ప్రస్తుతానికి చర్యలు తీసుకోలేమని ఎలక్షన్ ముగిసిన వెంటనే ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొని పూర్తిస్థాయిలో సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు రెడ్డిబోయిన చిన్న వెంకన్న, పిట్టల సత్యనారాయణ, కారేపల్లి, పేరుపల్లి మత్యసొసైటీ అధ్యక్షులు తురక సాంబయ్య ఇప్పటికి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రానున్నది ఇందిరమ్మ రాజ్యమే

- మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- శెట్టిపల్లి చేరిక శుభసూచకం
- కార్యకర్తలతో శెట్టిపల్లి భారీ ర్యాలీ



**ఏన్కూరు, నవంబర్ 8(మనం న్యూస్):** రాష్ట్రంలో డిసెంబర్ 10న రానున్నది ఇందిరమ్మ రాజ్యమేనని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ కో చైర్మన్, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పునరుద్ఘాటించారు. బుధవారం ఏన్కూరులోని కమ్మవారి కళ్యాణ మండపంలో మండల సొసైటీ చైర్మన్, సీనియర్ నాయకులు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు తన కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ముందుగా మండల పరిధిలోని గార్లఒడ్డు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం నుండి ఏన్కూరు కమ్మవారి కళ్యాణ మండపం వరకు వేలాది మంది కార్యకర్తలు, అభిమానులతో కలిసి శెట్టిపల్లి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శెట్టిపల్లి వెంకటేశ్వరరావుకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. శెట్టిపల్లి మొదటి నుండి కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నారని, ఆయన మళ్లీ తన సొంత ఇంటికి చేరడం శుభ పరిణామమన్నారు. ఎన్నికలు 22 రోజులు మాత్రమే ఉన్నాయని, రాష్ట్రమంతట కాంగ్రెస్ గాలి వీస్తుందని, ఎంతోమంది నాయకులు పార్టీలో చేరుతున్నారని, వారందరినీ గౌరవించుకుంటామని, అందర్నీ కడుపులో పెట్టి చూసుకుంటామని తెలిపారు. అందరం కలిసి సఖ్యతతో మన అభ్యర్థి మాలోతు రాందాస్ నాయక్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. వైరాలు రాందాస్ నాయక్ గెలుపును ఎవరు ఆపలేరని, రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. శెట్టిపల్లి వెంకటేశ్వరరావుతో పాటు పదివేల మంది కాంగ్రెస్ పార్టీలో చేరారని పొంగులేటి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, వైరా అభ్యర్థి మాలోతు రాందాస్ నాయక్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మాజీ ఎమ్మెల్సీలు బాలసాని లక్ష్మీనారాయణ, పోట్ల నాగేశ్వరరావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా నాయకులు గుత్తా వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భూక్య లాలు నాయక్, పార్టీ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, వైస్ ఎంపీపీ పాశం శ్రీనివాసరావు, ఎంపీటీసీలు గుగులోతు లచ్చిరాం, చీరాల కృష్ణవేణి, నాయకులు కరణం ప్రసాద్, శెట్టిపల్లి నరేష్, పూర్ణకంటి మైసరావు, కూరాకుల రమేష్, పఠాన్ మజీద్ ఖాన్, వివిధ గ్రామాల సర్పంచులు, సొసైటీ డైరెక్టర్లు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# తండ్రుల గెలుపు కోసం బిడ్డల ప్రచారం...

-రాష్ట్ర నాయకులు, మరొకరి జిల్లా నాయకులు...
-వారసత్వ రాజకీయ నేపథ్యం ఒకరిది.. పోరాటాల రాజకీయ నేపథ్యం మరొకరిది
-హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా నాలుగోసారి కూడా విజయం సాధిస్తాననే ధీమా ఒకరిది
-మూడు సార్లు ఎమ్మెల్యేగా ఓటమిపాలైన విజయం సాధించాలని తపన మరొకరిది..
-సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క తనయుడు సూర్య విక్రమాదిత్య...
-జడ్పీ చైర్మన్ లింగాల కమల రాజు తనయ అభిజ్ఞ ముమ్మర ప్రచారం..



**మధిర, నవంబర్ 8(మనం న్యూస్):** మధిర నియోజకవర్గంలో గత నాలుగు అసెంబ్లీ ఎన్నికల్లో వారిద్దరే ప్రత్యర్థులు ఇప్పటికీ జరిగిన మూడు అసెంబ్లీ ఎన్నికల్లో ఓరాహోరిపోరులో స్వల్ప మెజారిటీతో ఒకరు విజయం సాధిస్తే మరొకరు ఓటమిపాలయ్యారు. అయినా తన అపజయాన్ని విజయం ఇంకా మార్చుకునేందుకు జనాల మధ్య ఉంటూనే పోరాడుతూ తన పోరాట ప్రతిభకు ముక్తులైన సీఎం కేసీఆర్ తనకు జిల్లాలో మంచి గుర్తింపు తెచ్చే జడ్పీ చైర్మన్ ఇచ్చి సామాన్యుని సైతం పార్టీ అండగా ఉంటుంది అని పార్టీ వర్గాలలో ప్రజల్లో నిండుగా నింపారు బిఆర్ఎస్ అధినేత కెసిఆర్. ఇదే తరహాలో 2023 లో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మధిర అసెంబ్లీ స్థానం నుండి టిఆర్ఎస్ పార్టీ బలమైన అభ్యర్థిగా లింగాల కమల్ రాజును నమ్మి బిఆర్ఎస్ పార్టీ పార్టీ మధిర అసెంబ్లీ టికెట్ ను ప్రకటించి బి ఫామ్ ను అందించారు సీఎం కేసీఆర్. వారసత్వ రాజకీయాలను ఉనికి పుచ్చుకొని ఎమ్మెల్సీతో కాంగ్రెస్ పార్టీలో తన ప్రస్థానని కొనసాగిస్తూ మూడు పర్యాయాలు మధిర నియోజకవర్గ శాసనసభ్యులుగా ఎన్నికై డిప్యూటీ స్పీకర్, ప్రచార కమిటీ చైర్మన్, సీఎల్పీ నేతగా రాష్ట్ర రాజకీయాలలో ముఖ్య భూమిక పోషిస్తున్నారు మల్లు భట్టి విక్రమార్క మధిర నియోజకవర్గంలో లింగాల కమల్ రాజు బట్టి విక్రమార్కల మధ్యనే వారాహోరీ పోరు గడిచిన మూడు ఎన్నికల్లో మధిర నియోజకవర్గం ప్రజలు చూసి ఉన్నారు. ప్రస్తుతం జరుగునున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఇదే విధమైన పోటీ వారిద్దరి మధ్య ఉంటుంది. ప్రస్తుతం జరుగుతున్న అనేక రాజకీయ సమీకరణాల వలన బిఆర్ఎస్ పార్టీని కొందరు నాయకులు వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ప్రతిసారి ఏదో ఒక రూపేనా భట్టి విక్రమార్కకు కలిసొచ్చే కారణాలు ఎన్నో ఉన్నాయి. ఈసారి భట్టి విక్రమార్క శాసనసభ్యులుగా మధిర నియోజకవర్గం నుండి గెలుపొంది రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే భట్టికి సీఎం పదవి దక్కే ఛాన్స్ ఉందని ఇప్పటికే జోరుగా ప్రచారం జరుగుతుంది. లింగాల కమల్ రాజ్ కు మాత్రం ఇప్పటివరకు ఎటువంటి అదృష్టం కలిసి రాలేదని చెప్పుకోవచ్చు. అయినా తన పోరాటాన్ని భట్టి విక్రమార్క పై కొనసాగిస్తూనే ఉన్నారు. నియోజకవర్గంలో భట్టిని ఢీకొనే దమ్ము ఒక కమల్ రాజుకే ఉందనేది రాజకీయ వర్గాలలో చర్చనీయాంశంగా మారిన తరుణంలో భట్టి విక్రమార్క వైపు బలమైన సామాజిక వర్గాలకు చెందిన నాయకులు ఉన్నప్పటికీ లింగాల కమల్ రాజు మాత్రం ఎక్కడా తన ధైర్యాన్ని చెదరకుండా ప్రచారంలో దూసుకుపోతున్నారు. హైదరాబాద్, ఢిల్లీ మొదలైన ప్రాంతాలలో భట్టి రాజకీయ చర్చల్లో పాల్గొన్నప్పటికీ మధిర నియోజకవర్గంలో వారి సతీమణి మల్లు నందిని ,కుమారుడు సూర్య విక్రమాదిత్య తమ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. లింగాల కమల రాజు ఒంటరి ప్రచార పోరులో తన కుమార్తె లింగాల అభిజ్ఞ తన తండ్రి గెలుపు కోసం ప్రచారాన్ని సాగిస్తుంది. లింగాల కమల్ రాజు అనేక ప్రచార కార్యక్రమంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు తో పాటుగా ప్రజల్ని నేను నమ్ముకున్నానని నియోజకవర్గ ప్రజలే ఈసారి ఎమ్మెల్యేగా గెలిపించి దీవించవలసిందిగా ఒక్క ఛాన్స్ అంటూ ప్రచార కార్యక్రమంలో దూసుకుపోతున్న లింగాల కమల్ రాజుకు తన కుమార్తె తన తండ్రికి నేనున్నానంటూ నియోజకవర్గంలోని పలు మండలాల్లో ముమ్మర ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటే మల్లు భట్టి విక్రమార్క తనయుడు సూర్యవిక్రమాదిత్య తన తండ్రి గెలుపు కోసం నియోజకవర్గ%శ%లోని పలు మండలాల్లో జోరుగా ప్రచారాన్ని తీసుకువెళ్తున్నారు. తమ గెలుపు కోసం ప్రత్యర్థులు ఇద్దరూ లింగాల కమల రాజు భట్టి విక్రమార్క ఏ చిన్న అవకాశాన్ని కూడా వదులుకోకుండా నువ్వా నేనా అన్న రీతిలో ప్రచార కార్యక్రమాలు మధిర నియోజకవర్గంలో దూసుకుపోతున్నాయి. నేడు జరగనున్న నామినేషన్ కార్యక్రమంలో మధిరలో భారీ ర్యాలీలతో బహిరంగ సభలను నిర్వహించాలని కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థుల వ్యూహం. ఈసారి గెలుపు ఎవరిని వరిస్తుందో అని మధిర నియోజకవర్గ ప్రజలు ఈనెల 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికల తర్వాత ప్రకటించే ఫలితాల కోసం వేచి చూస్తున్నారు.

## కూసుమంచి మండలంలో కందాల దీపిక విస్తృత ప్రచారం



**కూసుమంచి , నవంబర్ 8 ( మనం న్యూస్ ) :** కూసుమంచి మండలం కిష్టాపురం, తురకగూడెం, పోచారం గ్రామాల్లో పాలేరు నియోజకవర్గ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి తరుపున ఆయన కుమార్తె కందాళ దీపిక ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పోచారం గ్రామం, కిష్టాపురం గ్రామం ,తురగుడి గ్రామంలో ఉన్నటువంటి మహిళా సంఘం నాయకులు ,పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు ,పార్టీ మండల స్థాయి నాయకులందరూ కూడా పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

### ఘనంగా నిర్వహించిన డాక్టర్ మట్టా దంపతులు...



**సత్తుపల్లి టౌన్,** :సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి పుట్టినరోజు కార్యక్రమం సత్తుపల్లి నియోజక వర్గం కాంగ్రెస్ మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మధ్య ఘనంగా నిర్వహించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, సత్తుపల్లి నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ తొలి మహిళా అభ్యర్థి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్. దయానంద్ మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గం ప్రతి కాంగ్రెస్ నాయకులను, కార్యకర్తలను అందరిని కలుపుకుంటూ వెళ్తాము.. కాంగ్రెస్ పార్టీ మన అందరి కుటుంబం.... ఎటువంటి రాజకీయ వర్గాలు, కులాలు, మతాలు బేధాలు లేకుండా అందరి సహకారంతో ఎన్నికల్లో భారీ మెజారిటీ తో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ని గెలిపించుకొని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ని అధికారం లోకి తీసుకు రావటానికి కృషి చేద్దాం.... మట్టా కుటుంబాన్ని నమ్మి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చిన జాతీయ, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ధన్యవాదములు....సత్తుపల్లి నియోజకవర్గం తరుపున రేవంత్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ మట్టా దయానంద్.

## సహృదయనేత పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని గెలిపించండి

### డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



**తిరుమలాయపాలెం, నవంబర్ 8 (మనం న్యూస్ ):** యాదవ కురుమల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన గొప్ప వ్యక్తి పొంగులేటి శీనన్న అని, పదవి ఉన్నా లేకున్నా, అధికారం ఉన్నా లేకున్నా, నిత్యం ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల హృదయంలో నిలిచిపోయిన సేవా తత్పరుడు మంచి వ్యక్తి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గెలిపించాలని పొంగులేటి ప్రధాన అనుచరుడు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ పిలుపునిచ్చారు. ఈరోజు తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలో మల్లి బాబు యాదవ్ ఆధ్వర్యంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి గెలుపు కొరకు పిండిప్రోలు గొర్రెల సంఘం అధ్యక్షులు దొడ్డ గురవయ్య అధ్యక్షతన మల్లి బాబు యాదవ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం జరిగింది. ఈ కార్యక్రమంలో బమ్మిడి శ్రీనివాస్, దొడ్డ గురవయ్య జాల రవి, దూదిమెట్ల వెంకట్, గుంటి మల్లయ్య జాల నాగేశ్వరరావు, పూజల శ్రీను బసన బోయిన వీరయ్య, జాల వెంకటేశ్వర్లు నూకల ఏడుకొండలు , జాల లింగస్వామి పాల్గొన్నారు

# యడవల్లి శ్రీలక్ష్మి నరసింహ స్వామి దేవాలయంలో లింగాల ప్రత్యేక పూజలు

## భారీగా తరలివచ్చిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు



**మధిర/ముదిగొండ, నవంబర్8 (మనం న్యూస్):** మధిర నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లింగాల కమల్ రాజు మండల పరిధిలోని యడవల్లి గ్రామంలో శ్రీ యోగానంద శ్రీలక్ష్మి నరసింహ దేవాలయంలో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తున్న సందర్భంగా బుధవారం ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం మండలంలోని యడవల్లి, య లక్ష్మీపురం, మేడేపల్లి, ధనియాలగూడెం, కట్టకూరు, సీతారాంపురం, మాదాపురం, వెంకటాపురం, గోకినేపల్లి గ్రామాలలో గెలపే లక్ష్యంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. దీంతో మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన నాయకులు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో ప్రచార కార్యక్రమంలో పాల్గొనున్నారు.

# నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

## ఖమ్మం రూరల్ ఎస్పీ ఏసీబీ బస్వ రెడ్డి

**తిరుమలాయపాలెం నవంబర్ 8(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో పాలేరు నియోజకవర్గంలోని తిరుమలాయపాలెం మండలంలో ప్రతి ఓటరు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని ఏసిపి బస్వరెడ్డి అన్నారు. మండల పరిధిలోని పిండిప్రోలు తెట్టెలపాడు గ్రామాల్లో కమిషనర్ ఆదేశాల మేరకు ఏసీబీ బస్వరెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ కవత్తు నిర్వహించారు. సమాజంలో తమ అమూల్యమైన ఓటును ప్రతి ఒక్కరు నిర్భయంగా స్వేచ్ఛగా సద్వినియోగం చేసుకునేందుకు ప్రజల్లో చైతన్య కల్పించారు. గ్రామాల్లో ఎలాంటి రాజకీయ వత్తిళ్లకు బెదిరింపులకు ప్రలోభావాలకు లొంగకుండా ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా ఓటు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఎన్నికల సమయంలో పలు గ్రామాల్లో ఘర్షణలు చోటు చేసుకునే ప్రాంతాల్లో పోలీస్ కవాత్ నిర్వహిస్తున్నామని దీనివల్ల ప్రజల్లో చైతన్యం వస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్మీ పోలీసులు కూసుమంచి సీఐ జితేందర్ రెడ్డి తిరుమలాయ పాలెం ఎస్సై వరాల శ్రీనివాస్ పలువురు ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో అంగన్వాడి టీచర్ దుర్మరణం

**తిరుమలాయపాలెం, నవంబర్ 8(మనం న్యూస్):** మండలంలోని ఇస్లావత్ తండా అంగన్వాడీ కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న దేవరశెట్టి రమ భర్త రాంబాబు ఇద్దరు కలిసి ఖమ్మంలో చదువుతున్న తమ పాప రుషితను కలవడానికి వెళ్తుండగా ఖమ్మం నందు పివిఆర్ గార్డెన్ దగ్గర ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది మృతురాలికి కుమారుడు భరత్ 20 సంవత్సరాలు కుమార్తె రుషిత 18 సంవత్సరాలు ఉన్నారు ఈమె అంగన్వాడి టీచరుగా ఇస్లావత్ తండా గ్రామపంచాయతీలో కేశతండ ఆవాసము నందు విధులు నిర్వహిస్తా ఉంది ఈ దుర్ఘటన తెలిసిన వెంటనే ఐసిడిఎస్ సిడిపిఓ బాల త్రిపుర సుందరి సూపర్వైజర్లు ప్రసన్న బక్కమ్మ పర్వీన్ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి ఘనంగా నివాళులర్పించారు నివాళులర్పించిన వారిలో సిఐటియు మండల కార్యదర్శి వసపంగు వీరన్న అంగన్వాడీ టీచర్లు సలవాది పద్మ సారిక శ్వేత మంజుల సుహాసిని కేతమ్మ విజయరాణి కవిత మాధురి పద్మ సునీత ఉపేంద్ర గాయత్రి రజిని పుష్ప పద్మ లలితా దస్మ మరియు అంగన్వాడీ ఆయాలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో తోక రామారావు చేరిక



**మధిర,నవంబర్8(మనం న్యూస్):** మండల పరిధిలోని నాగవర ప్పాడు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తోక రామారావు, తోక గోపాలరావు లు భట్టి విక్రమార్క క్యాంప్ కార్యాలయం నందు మల్లు నందిని విక్రమార్క, భట్టి విక్రమార్క తనయుడు సూర్య విక్రమాదిత్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు , నాగవరప్పాడు గ్రామం మాజీ సర్పంచ్ ప్రముఖ న్యాయవాది చావలి రామరాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మల్లు నందిని విక్రమార్క పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానిరు. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జెడ్పిటిసి సూరంశెట్టి నాగభూషణం, నాగరపాడు గ్రామ శాఖ అధ్యక్షులు ముచ్చు నరసింహారావు, మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చిరామయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంపసాల రామకృష్ణ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ధారా బాలరాజు, ఎస్సీ సెల్ పట్టణ ఉపాధ్యక్షులు కోటా డేవిడ్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బనవత్ రమణ నాయక్ ,మాదాల రమా రావు , ప్రముఖ న్యాయవాది నెల్లూరు రవి లక్ష్మయ్య వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నా ఊపిరి ఉన్నంతవరకు మీ కోసమే పని చేస్తా

## పాలేరు అసెంబ్లీ బిఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డి



**నేలకొండపల్లి, నవంబర్ 8(మనం న్యూస్):** నా ఊపిరి ఉన్నంతవరకు మీ అభివృద్ధి, సంక్షేమం కోసమే శక్తివంచన లేకుండా అహర్నిశలు కృషి చేస్తానని బిఆర్ఎస్ పాలేరు అసెంబ్లీ అభ్యర్థి కందాల ఉపేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పైనంపల్లి, నాచేపల్లి గ్రామాలలో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డప్పు వాయిద్యాలు, కోలాట నృత్యాలు, పూలమాలతో ఉపేందర్ రెడ్డికి ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన ఎన్నికల సభలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోనే నాకు అత్యంత ఇష్టమైన గ్రామం పైనంపల్లి అన్నారు. గత ఎన్నికల్లో పైనంపల్లి గ్రామం నుండి మీరందరు మనస్ఫూర్తిగా మద్దతు ఇచ్చి అత్యధిక మెజారిటీ అందించారన్నారు. దురదృష్టవశాత్తు ఆరోజు మనతో ఉన్న గడ్డం సత్యం ఈరోజు లేదని తన అభిమానిని తలుచుకున్నారు. పేద ప్రజల కోసం ఆలోచించే ప్రభుత్వానికి మనమందరం కలసి మద్దతు ఇవ్వాలన్నారు. కొందరు వ్యక్తులు ఎక్కడ నుంచో వచ్చి అహంకారంతో మన పాలేరు ప్రజలను కొనుక్కోవాలని చూస్తున్నారన్నారు. మన ఆత్మ గౌరవాన్ని ఆత్మభిమానాన్ని కొనుక్కోవాలని చూస్తే అమ్ముకునే స్థితిలో ప్రజలు లేరన్నారు. రానున్న ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో వారికి మీరందరు సరైన బుద్ధి చెప్పాలన్నారు. కళ్ళబొల్లి మాటలు నమ్మి మోసపోకండి అన్నారు. మరోసారి చెబుతున్న ఊపిరి ఉన్నంతవరకు మీతోనే ఉంటా మీ గుండెల నిండా ఉపేందర్ రెడ్డి ఉంటాడన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, జడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, ఎంపీపీ వజ్జా రమ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నంబూరి శాంతకుమారి, సిడిసి చైర్మన్ నెల్లూరి లీల ప్రసాద్, రైతుబంధు సమన్వయ సమితి మండల కన్వీనర్ శాఖమూరి సతీష్, సర్పంచ్ రాయపూడి నవీన్, మందడి రాజేష్, కొంద్రు విజయలక్ష్మి, ఎన్నబోయిన శ్రీను, నంబూరి సత్యనారాయణ, మరికంటి రేణుబాబు, వజ్జా శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



# బి.టెక్ రెండవ సంవత్సరం ఫైనల్ పరీక్షా ఫలితాల్లో

# సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ







**సత్తుపల్లి టౌన్, నవంబర్ 8 ( మనం న్యూస్ ) :** బిటెక్ రెండవ సంవత్సరం ఫైనల్ పరీక్షా ఫలితాలు నేడు జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ(జె ఎన్ టి యు )హైదరాబాద్ ప్రకటించిన సంగతి విదితమే. దీనిలో సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినీ,విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అగ్రస్థానంలో నిలిచి కళాశాల ఘనతను పునరావృతం చేసారు. బ్రాంచీల వారీగా విద్యార్థులు సాధించిన ఫలితాలు:

01) ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్(ఈఈఈ)
వి.అనూష-21సి51ఎ0214, 6.76/10 ఎస్ జి పి ఎ
పి.కృష్ణారెడ్డి-21సి51ఎ0207, 6.14/10 ఎస్ జి పి ఎ
ఆర్.శ్రీనివాస్-21సి51ఎ0208, 6.14/10 ఎస్ జి పి ఎ కె.భవ్య శ్రీ-21సి51ఎ02515, 6.14/10 ఎస్ జి పి ఎ
డి.శ్రీనివాసరావు-21సి51ఎ0202, 6.14/10 ఎస్ జి పి ఎ
02)ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ఇంజనీరింగ్ (ఈసిఈ)
కె.చంద్రిక-21సి51ఎ0428, 8.52/10 ఎస్ జి పి ఎ
జి.స్వాతి -21సి51ఎ0415, 8.48/10 ఎస్ జి పి ఎ
03) కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్(సియస్ఈ)
సిహెచ్. కావ్య-21సి51ఎ 0508, 8.14/10 ఎస్ జి పి ఎ
కే హేమంత్ సింగ్ -21సి51ఎ0520, 8.05/10 ఎస్ జి పి ఎ
04)కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ అండ్ ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ (మెషీన్ లెర్నింగ్ )
బి.గాయత్రి-21సి51ఎ6609, 8.10/10 ఎస్ జి పి ఎ
ఎం కీర్తి ప్రియ-2సి51ఎ6633, 7.90/10 ఎస్ జి పి ఎ
05) కళాశాల మెకానికల్ ఇంజనీరింగ్ (మెకానికల్) డి.మోక్షిత్-21సి51ఎ0302, 7.86/10 ఎస్ జి పి ఎ సిహెచ్.స్వాతి-21సి51ఎ0301, 6.81/10 ఎస్ జి పి ఎ

సెమిస్టర్ గ్రేడ్ పాయింట్ అవేరేజ్(ఎస్ జి పి ఎ )తో బ్రాంచీల వారీగా విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారు. ఈ సందర్భముగా జరిగిన కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త, విద్యాధికులు, హెటిరో ఫార్మాస్యూటికల్ కంపెనీ అధినేత,రాజ్యసభ సభ్యులు సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ శ్రీ బండి.పార్థసారథిరెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి.అన్విద వర్చువల్ గా మాట్లాడుతూ ఉపాధ్యాయులు, తల్లీదండ్రులు, విద్యార్థినీ,విద్యార్థుల కృషి అభినందనీయమని చెప్పారు. అభినందనలు తెలియజేసారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వూటుకూరి శేషారత్నకుమారి మాట్లాడుతూ జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ పరిధిలో మంచి అకాడమిక్ ఎక్సలెన్స్ ను సాధించే బహుకొద్ది కళాశాలల్లో సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల అని చెప్పారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థినీ,విద్యార్థులను కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి , కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వూటుకూరి.శేషారత్నకుమారి, కళాశాల చీఫ్ కౌన్సిలర్ కె.వి జవహర్ , అన్నీఇంజనీరింగ్ బ్రాంచీల విభాగాధిపతులు మొదలగు వారు విద్యార్థినీ,విద్యార్థులకు అభినందనలు తెలియజేసారు.

# మధిర అసెంబ్లీకి 4 నామినేషన్ దాఖలు



**మధిర, నవంబర్8(మనం న్యూస్):** మధిర నియోజకవర్గం అసెంబ్లీ స్థానానికి బుధవారం నాలుగు నామినేషన్లు దాఖలు అయినట్లు రిటర్నింగ్ అధికారి గణేష్ తెలియజేశారు. ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా భట్టి విక్రమార్క ఒక సెట్ నామినేషన్ పత్రాలను కాంగ్రెస్ సీనియర్ నాయకుల సూరంశెట్టి నాగభూషణం రిటర్నింగ్ అధికారికి అందించారు. స్వతంత్ర అభ్యర్థులు కళ్యాణం రమేష్, కొత్తపల్లి బాబు, జంగం రామచంద్రయ్య నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి గణేష్ కు అందజేశారు.

# రాష్ట్ర పాలనను అంతం చేద్దాం

- కొత్తగూడెంలో ప్రజాపాలన తెచ్చుకుందాం
- సిపిఐ అభ్యర్థి కూనంనేని
- కూనంనేని నామినేషన్కు తరలివచ్చిన జనం
- మార్కెట్ యార్డ్ నుండి భారీ ప్రదర్శన
- ప్రదర్శన అగ్రభాగాన నారాయణ, పొంగులేటి, కూనంనేని





**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 8 (మనంప్రతినిధి):** కొత్తగూడెంలో అరాచకాలు, ఆత్మహత్యలతో కూడిన రాక్షస పాలనను అంతం చేద్దామని సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెంలో ప్రజాపాలన కోసం కంకి కొడవలి గుర్తుకు ఓటువేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. బుధవారం నామినేషన్ సందర్భంగా లక్ష్మీ దేవిపల్లి మార్కెట్ యార్డులో జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గం ప్రజలు స్వేచ్ఛగా జీవించే పరిస్థితి లేదని, అధికార యంత్రాంగం చట్టబద్దంగా పనిచేసే పరిస్థితి లేదని, ఇందుకు కారణం వనమా కుటుంబమే అని విమర్శించారు. ఇక్కడ వనమా కుటుంబం, అక్కడ కల్వకుంట్ల కుటుంబం ప్రజలను దోచుకుతింటున్నారని ఆరోపించారు. తెలంగాణ సాధన కోసం సిపిఐ బహుముఖ పోరాటాలు నిర్వహించిన సంగతి ప్రజలకు విధితమే అన్నారు. పాదయాత్ర చేశామని, ప్రాణాలకు తెగించి ఆమరణ నిరాహార దీక్ష సైతం చేసినట్లు ఆయన గుర్తు చేశారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో కేసిఆర్ పాలన యువత ఉసురు తీసుకుందని, పేపర్ లీకేజీ వ్యవహారంతో యువత జీవితాలతో చెలగాటం ఆడారని, ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటికో ఉద్యోగం సంగతి దేవుడికెరుకని, ఊరికో ఉద్యోగం కూడా ఇవ్వలేని దయనీయ స్థితిలో తెలంగాణ ఉందన్నారు. కోట్లు ఖర్చు పెట్టి కాళేశ్వరం నిర్మిస్తే క్రుంగిపోయిందన్నారు. తెలంగాణలో నిర్భంధ పాలన కొనసాగుతోందని, ఈ అవినీతి అరాచక పాలన అంతం కోసమే కాంగ్రెస్, సిపిఐ పోటీ చేయాలని భావించాయని దీనికి టిజేఎస్ కూడా మద్దతు పలకడం గర్వకారణం అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో సిపిఎం సైతం తనను బలపరుస్తోందని తెలిపారు. ఒప్పందానికి కట్టుబడి కాంగ్రెస్ సిపిఐ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని కూనంనేని కోరారు. సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ, సిపిఐ నాయకులు బాగం హేమంతరావు, పశ్య పద్మ, వాసిరెడ్డి సీతారాములు, పోటు ప్రసాద్, ఎస్కె సాబీర్ పాషా, బి అయోధ్య, రావులపల్లి రాంప్రసాద్, మహ్మద్ మౌలానా, దండి సురేష్, కాంగ్రెస్ నాయకులు దయానంద్, సిపిఎం, టిజేఎస్ పార్టీల నాయకులు జనుమాల నగేష్, మల్లెల రామనాథం, ఆళ్ల మురళీ తదితతరులు పాల్గొన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు నామినేషన్ను పురస్కరించుకుని బుధవారం కొత్తగూడెం పట్టణానికి జిల్లా నలు మూలల నుండి ప్రజలుభారీగా తరలివచ్చారు. ఎర్రచీరలు, ఎర్ర చొక్కాలు ధరించి లక్ష్మీదేవిపల్లి మార్కెట్ యార్డుకు తరలివచ్చారు. గిరిజనులు, గని కార్మికులు, పట్టణంలోని పలు వర్గాలకు చెందిన కార్మికులు, రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. మార్కెట్ యార్డు నుండి ప్రారంభమైన ప్రదర్శన ముర్రెడు బ్రిడ్జి, సూపర్ బజార్, బస్టాండ్ మీదుగా పోస్టాఫీస్ సెంటర్ వరకు సాగింది. డప్పుదళాల చప్పుల్లు, నృత్యాల నడుమ ప్రదర్శన కొత్తగూడెం పట్టణ ప్రజలను ఆకర్షింపజేసే విధంగా ఉంది. ప్రదర్శన అగ్రభాగాని సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ, కాంగ్రెస్ ప్రచార కమిటీ కో కన్వీనర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సిపిఐ ఎమ్మెల్యే అభ్యర్థి కూనంనేని సాంబశివరావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, సిపిఐ నాయకులు బాగం హేమంతరావు, పశ్య పద్మ, వాసిరెడ్డి సీతారాములు, పోటు ప్రసాద్, ఎస్కె సాబీర్ పాషా, బి అయోధ్య, రావులపల్లి రాంప్రసాద్, మహ్మద్ మౌలానా, దండి సురేష్,కాంగ్రెస్ నాయకులు దయానంద్, సిపిఎం, టిజేఎస్ పార్టీల నాయకులు జనుమాల నగేష్, మల్లెల రామనాథం, ఆళ్ల మురళీ తదితతరులు పాల్గొన్నారు.

## కరుడుగట్టిన కామ్రేడ్లు కాంగ్రెస్ లో చేరిక




**భద్రాచలం, నవంబర్ 9 ( మనం న్యూస్):** సార్వత్రిక ఎన్నికల పోలింగ్ తేదీలు సమీపిస్తున్న తరుణంలో భద్రాద్రి నియోజకవర్గంలో అనూహ్య పరిణామాలు చేసుకుంటున్నాయి. వివిధ పార్టీలకు చెందిన కీలక నేతలంతా కండువాలు మారుస్తూ నిత్యం వార్తలో నిలుస్తున్నారు. తాజాగా భద్రాచల పట్టణానికి చెందిన కరుడుగట్టిన కమ్యూనిస్టు నేతగా పేరొందిన తమ్మల్ల వెంకటేశ్వరరావు (టి.వీ )తో పాటుగా మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గానికి సిపిఐ పార్టీ తరఫున గతంలో ఎంపీగా పోటీ చేసిన కుంజా శ్రీను, బిఆర్ఎస్ మాజీ ఎంపిటిసి గుండు ప్రదిప్ దుమ్ముగూడెం మండలానికి చెందిన పలువురు సీనియర్ నాయకులు భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య సమక్షంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. భద్రాచల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో సదరు నాయకులను ఎమ్మెల్యే పొదెం వీరయ్య కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వీరితో పాటు దుమ్ముగూడెం మండలం నుంచి సుమారు 200 మంది కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యారు.

## బుసరాయి గ్రామాన్ని సందర్శించిన ఐ.సి.ఎం.ఆర్ ఢిల్లీ బృందం

**ఆళ్లపల్లి నవంబర్ 8 (మనం న్యూస్)** మండల పరిధిలోని మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన బుసరాయి గ్రామంలో బుధవారం డి ఎం హెచ్ ఓ ఆదేశాల మేరకు (ఐసిఎంఆర్) ఢిల్లీ బృందం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలోని పిల్లలకు టీకాలు వేసి మలేరియా మాస్ క్లీనింగ్ టెస్టులు నిర్వహించి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. రాబోయే కాలంలో ప్రబలే వ్యాధుల వ్యాధులకు సంబంధించి గ్రామస్తులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి స్పందన, అదనపు మలేరియా అధికారి గొంది వెంకటేశ్వర్లు, డి ఐ ఓ డాక్టర్ బాలాజీ, మండల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రేవంత్, ఉలవనూరు మెడికల్ ఆఫీసర్ తేజస్విని, ఐ సి ఎం ఆర్ ఢిల్లీ బృందం పాండే, ముఖేష్, హరికృష్ణ, హెచ్ వీ మచ్చ లక్ష్మి, శేషరత్నం, హెచ్ ఎస్ రమేష్, ఎం టీ ఎస్ లు సత్యం, చైతన్య కుమార్, హెచ్ ఏ లు నరేష్, శంకర్ ,రెడ్డి, ఏఎన్ఎం లు సుగుణవతి, సుధా, బ్రిడింగ్ చెక్కర్ లు విశ్వనాథ్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు..




**కరకగూడెం, నవంబర్ 8 (మనం న్యూస్):** కరకగూడెం మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో మండల కమిటీ ఆధ్వర్యంలో టిపిసిసి అధ్యక్షులు తెలంగాణ టైగర్ రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది..ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సయ్యద్ ఇగ్బాల్ హుస్సేన్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ.టిపిసిసి అధ్యక్షులు,యంగ్ అండ్ డైనమిక్ లీడర్ అనుముల రేవంత్ రెడ్డి సుఖ సంతోషాలతో ఉండి ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో బట్టుపల్లి సర్పంచ్,నియోజకవర్గ నాయకులు తోలెం నాగేశ్వరరావు, సమత్ బట్టుపల్లి సర్పంచ్, నియోజకవర్గ నాయకురాలు పోలేబోయిన శ్రీవాణి, చిరుమళ్ళ ఉప సర్పంచ్ కొమరం వెంకటేశ్వర్లు, మండల మహిళా అధ్యక్షురాలు చంద రత్నమ్మ, మండల నాయకులు ఎర్ర సురేష్, మండల కార్యదర్శులు చంద నాగేశ్వరరావు, షేక్ రఫీ, మండల నాయకులు జలగం కృష్ణ, కోరగట్ల విశ్వనాథం, పడిగా సమ్మయ్య, పడిగా అశోక్, బరపటి వెంకన్న,దంచనాల రాజేంద్రప్రసాద్, సయ్యద్ ఉమర్, గాంధర్ల రామనాథం,గోగ్గాలి నరసింహారావు, బిలపాటి సంపత్, గోగు సాయి, కన్నయ్య, నరేష్, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

## కార్మికవర్గ పోరాటాల రథసారథి పిట్టల అర్జున్ ను గెలిపించాలి - సిపిఎం



**ములకలపల్లి, నవంబర్ 8 (మనం న్యూస్):** సిపిఎం పార్టీ అశ్వారావుపేట నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి పిట్టల అర్జున్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ పిలుపునిచ్చారు. ములకలపల్లి మండల కేంద్రంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా అనేక ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించిన, కార్మిక పోరాటాలను నడిపిస్తూ అనునిత్యం ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్న అర్జున్ గెలుపు ద్వారా నియోజకవర్గ ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు నాయకులు వూకంటి రవికుమార్, గోపగాని లక్ష్మీ నరసయ్య, రాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ కీ భారీ షాక్

### ముగ్గురు వార్డ్ మెంబర్లు తో సహా 30 కుటుంబాలు కాంగ్రెస్ లో చేరిక..



**దమ్మపేట, నవంబర్ 8 (మనం న్యూస్):** దమ్మపేట పంచాయతీ వార్డ్ మెంబర్లు పగడాల రాంబాబు రాజిని రాంబాబు ఆశవత్ మంగమ్మ బుధవారం అశ్వారావుపేట కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జారే ఆదినారాయణ గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు..

ఈ కార్యక్రమంలో మండల నాయకులు రావు గంగాధర రావు ఆలపాటి ప్రసాద్ చిన్నశెట్టి యుగంధర్ మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ కె.వి సత్యనారాయణ చిన్నసెట్టి చిట్టిబాబు మండల యువ నాయకులు చామర్తి గోపి శాస్త్రి పోటినేని వెంకట్రావు కొయ్యల అచ్యుతరావు పర్వతనేని ప్రసాద్ కెక్కిరాల మల్లేశ్వరరావు పసుమర్తి పెద్ద బాబు గట్ల సర్వేశ్వరరావు పగడాల కృష్ణారావు గొల్లపల్లి కోటి మండల యువ మండల యూత్ అధ్యక్షులు సాయిల్ నర్సి రొయ్యల కుమార్ సోషల్ మీడియా ఇన్చార్జ్ జెట్టి వెంకటేశ్వరరావు కోయ్యాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన కొత్తగూడెం సిపిఐ కౌన్సిలర్లు

**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 8 (మనంప్రతినిధి)** సిపిఐ పార్టీకి చెందిన కొత్తగూడెం మున్సిపల్ కౌన్సిలర్లు బుధవారం హైదరాబాద్ లో మంత్రి కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు. బిఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్న సిపిఐ కౌన్సిలర్లకు బిఆర్ఎస్ కండువా కప్పి కేటీఆర్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ, బిఆర్ఎస్ సిద్ధాంతాలు, కెసిఆర్ ఆశయాలు నచ్చి పార్టీలోకి వచ్చే వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని హామీ ఇచ్చారు. వనమా గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ, తెలంగాణ రథసారధిగా తెలంగాణ జాతిపితగా కెసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం యావత్ తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం చేస్తున్న కార్యక్రమాలు నచ్చి బిఆర్ఎస్ లో చేరుతున్నట్లుగా వారు ప్రకటించారు. అదేవిధంగా కొత్తగూడెం నియోజకవర్గంలో స్థానిక ఎంఎల్ఎ వనమా వెంకటేశ్వరరావు రాజకీయాలకు అతీతంగా నిరంతరం చేస్తున్న అభివృద్ధి పనులు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు నచ్చే వారి నాయకత్వంలో పనిచేయడానికి నిర్ణయం తీసుకోవడం జరిగిందని, వారి గెలుపు కోసం శక్తి వంచన లేకుండా శ్రమిస్తామని వారి సారధ్యంలో కొత్తగూడెంలో మా వార్డుల అభివృద్ధికి ప్రజా సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని వారు తెలిపారు.



## ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా సహకరించండి

### సబ్ ఇన్స్పెక్టర్ ఎస్సై షాహిన



**అన్నపురెడ్డిపల్లి, నవంబర్ 8 (మనం న్యూస్)** : ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని ఎటువంటి చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు ఏ ఒక్కరూ పాల్పడవద్దని మండల కేంద్రంలోని పెంట్లం పంచాయతీ లో రాజకీయ, నాయకులకు, ప్రజలకు ఏర్పాటు చేసిన ఎలక్షన్ నియమావళి అవగాహన సదస్సులో సబ్ ఇన్స్పెక్టర్ షాహీన, మాట్లాడుతూ సామాజిక మాధ్యమా లను వేదిక చేసుకుని వ్యక్తిగతంగా కానీ, రాజకీయంగా కానీ, విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారి మీద చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఒక్కరూ ఎలక్షన్ కమిషన్ ఆదేశాలకు కట్టుబడి పని చేయాలన్నారు. యాభై వేలకు మించి నగదు తీసుకు వెళ్ళేటప్పుడు తప్పనిసరిగా నగదుకు సంబంధించిన పత్రాలు ఉండాలని లేని పక్షంలో ఆ నగదుని సీజ్ చేస్తామన్నారు. అలానే గ్రామాల్లో ఎక్కడైనా గొడవలు అల్లర్లకు ఎవరూ పాల్పడవద్దని, ఒక వేళ ఎక్కడైనా గొడవలు జరిగితే సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలని, ఎలక్షన్ కు సంబంధించిర్యాలీలు, సమావేశాలు ఏర్పాటు చేసుకోదలిస్తే సువిధ యాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ పోలీసులకు,అధికారులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై సాహిన కానిస్టేబుళ్లు రాంబాబు, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ దాఖలు చేసిన బిజెపి, సిపిఎం అభ్యర్థులు



**భద్రాచలం, నవంబర్ 8( మనం న్యూస్):** భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ బిజెపి అభ్యర్థిగా కుంజా ధర్మారావు సిపిఎం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కారం పుల్లయ్య బుధవారం నాడు తమ నామినేషన్ ఎన్నికల అధికారులకు దాఖలు చేశారు.

## రోటరీ క్లబ్ భద్రాచలం ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత క్యాన్సర్ పరీక్షలు



**భద్రాచలం ,నవంబర్ 8( మనం న్యూస్)** స్థానిక రూప స్కూలు నందు రోటరీ క్లబ్ అధ్యక్షురాలు శ్రీమహాలక్ష్మి ఆధ్వర్యంలో లో మహిళలకు క్యాన్సర్ పరీక్షలు నిర్వహించడం జరిగింది. ప్రెసిడెంట్ మహాలక్ష్మీ మాట్లాడుతూ మన గ్రామీణ ప్రాంత మహిళలకు కోసం ప్రత్యేకం గా ఈ క్యాన్సర్ పరీక్షలకు చేస్తే బాగుంటుంది అనే ఉద్దేశం తో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగింది .200 మంది మహిళలకు హైదరాబాద్ నుంచి వచ్చిన డాక్టర్స్ బృందం ,అన్ని టెస్ట్ తో కూడిన బస్ లో మేమోగ్రఫి, కాల్పోస్కోపి పరీక్షలు నిర్వహించడం జరిగింది.సుమారు 2 లక్షల వ్యయం తో ఈ కార్యక్రమం మా రోటరీ సభ్యులు, రోటరీ డాక్టర్స్ సహకారం తో ఈ క్యాంప్ చేయటం జరిగింది .అలాగే ఈ క్యాంప్ కి రోటరీ డాక్టర్స్ అయిన డా. సోమయ్య చైర్మన్ గా, డా. రామకృష్ణ కో.చైర్మన్ గా వారి సూచనలతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగింది అని తేయచేయుట జరిగింది. ఈ కార్యక్రమంలో పాస్ట్ ప్రెసిడెంట్ బ్రహ్మ రెడ్డి,కేశవ్,రఫీ, మధు, వీరయ్య, నాగేశ్వరరావు, రాజారెడ్డి కార్యదర్శి రాజశేఖర్,సాగర్,బాలాజీ, పలివెల రవికుమార్, అజీమ్,ప్రసన్న, వంద వాసు, శ్రీనివాస్, నరసింహారావు, రామకృష్ణ, చలపతి, శేఖర్, శంకర్రెడ్డి, డా,నరసింహరెడ్డి, వెంకటేశ్వర్లు, రూప స్కూలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# సొంత మండలంలో రేగా విస్తృత ప్రచారం

### ఇంటింటికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

### దేశంలోనే రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపిన సీఎం కేసీఆర్

### బిఆర్ఎస్ పార్టీలో పలువురు చేరిక...





**కరకగూడెం నవంబర్ 8 (మనం న్యూస్):** కరకగూడెం మండలం లోని ముత్తారం, కొత్తగూడెం, గొల్లగూడెం, శ్రీరంగాపురం, కొత్తూరు, తుమ్మలగూడెం, పద్మాపురం, చోప్పాల , మొగిలితోగు, అనంతరం, గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు విస్తృతంగా స్థానిక ప్రజాప్రతినిధులు పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఇంటింటా తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరుతూ ఆయన కోరారు, గ్రామాలలో వారికి మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు, అదేవిధంగా గ్రామంలోని వనదేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ. తనను మూడోసారి ఆశీర్వదిస్తే పినపాక నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు, గతంలో ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గాన్ని వేల కోట్లతో అన్ని రంగాలలో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ఈనెల 13వ తేదీన బూర్గంపాడు మండలం లక్ష్మీపురం గ్రామంలో జరగనున్న సీఎం కేసీఆర్ గారి ప్రజా ఆశీర్వాద సభకు పెద్ద ఎత్తున ప్రజాప్రతినిధులు నాయకులు పార్టీ ముఖ్య నాయకులు పార్టీ శ్రేణులు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం కేసీఆర్ గారికే దక్కిందన్నారు, ప్రతి ఇంటికి పథకాలు అందాయన్నారు, సీఎం కేసీఆర్ ప్రకటించిన బిఆర్ఎస్ నూతన మ్యానిఫెస్టో తో ప్రజలకు ఎంతో మేలు జరుతుందని ఆయన అన్నారు. మండలం లో ఇంటింటికి తిరిగి కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని మూడోసారి బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే సంక్షేమ పథకాల అమలులో చరిత్ర సృష్టిస్తుందన్నారు. పినపాక నియోజకవర్గం లో జరిగిన అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ కే పట్టం కట్టాలని కోరారు, కాంగ్రెస్ హయాంలో రాష్ట్ర వెనుకంజలో ఉండేదని రాష్ట్ర ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ గారి పాలనలో అభివృద్ధిలో దూసుకు వెళ్తుంది అన్నారు. సీఎం కేసీఆర్ సారధ్యంలో బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు అనేక పథకాలు ప్రవేశపెట్టింది అన్న ప్రస్తుతం రైతులకు ఎకరానికి 10000 ఇస్తుండగా వాటిని 16 వేలకు పెంచినట్లు తెలిపారు కళ్యాణ లక్ష్మి పథకం కింద రెండు లక్షలు గ్యాస్ సిలిండర్ 400 కి ఇస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించినట్లు తెలిపారు. సౌభాగ్య లక్ష్మి పథకం కింద ప్రతి పేద మహిళలకు 3 వేలు దివ్యాంగులకు 6 వేలు చెల్లిస్తామన్నారు పేదలకు తెల్ల రేషన్ కార్డు ద్వారా దొడ్డు బియ్యానికి బదులు సన్నబియ్యం అందిస్తామని తెలిపారు ప్రతి కుటుంబానికి 5 లక్షల బీమా పథకం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రావుల సోమయ్య, రైతు సమితి కమిటీ అధ్యక్షులు అక్కిరెడ్డి వెంకటరెడ్డి, బూర్గంపాడు మార్కెటింగ్ వైస్ చైర్మన్ కొమరం రాంబాబు, సీనియర్ నాయకులు చిట్టిబాబు, సత్యనారాయణ, యువజన నాయకులు, సీనియర్ నాయకులు సోషల్ మీడియా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన రేగా

**కరకగూడెం నవంబర్ 8 (మనం న్యూస్):** కరకగూడెం మండలంలోని పలు గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు విస్తృతంగా పర్యటించి ఇటీవల మరణించిన మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించి అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి భరోసా కల్పించారు. గొడుగు బండ గ్రామానికి చెందిన మండల జడ్పీటిసి కొమరం కాంతారావు సోదరుడు బూర్గంపాడు గ్రామపంచాయతీ సెక్రటరీ సమ్మయ్య కుమారుడు సీతేష్ (14) సంవత్సరాలు ఇటీవల కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడంతో మృతుడి చిత్రపటానికి నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులు పరామర్శించారు. చోప్పాల గ్రామానికి చెందిన గిద్దె కృష్ణ (ఆర్ఎంపీ) సతీమణి హైమావతి (35) సంవత్సరాలు ఇటీవల కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడంతో వారి నివాసానికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. తొలెం చిన్న నరసయ్య (75) సంవత్సరాలు ఇటీవల కొన్ని రోజుల ఆరోగ్యంతో మరణించడంతో వారి దశదినకర్మలకు హాజరై బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. పద్మాపురం గ్రామానికి చెందిన సోలం నాగయ్య (60) సంవత్సరాలు ఇటీవల కొన్ని రోజుల క్రితం



ప్రమాదవశాత్తు మరణించడంతో వారి నివాసానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం గ్రామానికి చెందిన బత్తిని వంశీ కుమార్తె మరణించడంతో వారి నివాసానికి వెళ్లి చిన్నారి పార్థీవ దేహాన్ని సందర్శించి అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. తుమ్మలగూడెం గ్రామానికి చెందిన బుడద శాంత అనారోగ్యంతో బాధపడుతూ ఉండడంతో విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. బోడ నాగేశ్వరరావు గత కొన్ని రోజులుగా డెంగ్యూ జ్వరంతో బాధపడుతూ ఉండడంతో విషయం యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఓ ఓటరూ.. నీ ఓటుని అమ్ముకోకు

**జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో పాగి వెంకన్న కళాబృందం వారిచే ప్రజా చైతన్య కార్యక్రమాలు**





**ఇల్లందు నవంబర్ 08 (మనం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి శీలం శ్రీనివాస్ పర్యవేక్షణలో ఇల్లందు నియోజకవర్గ పరిధిలో నవంబర్ 30న జరగనున్న ఎన్నికలలో ఓటర్లు రాజకీయ నాయకుల చేతిలో మోసపోవద్దు అనే అంశాన్ని కళాజాత వారి ఆధ్వర్యంలో బుధవారం ఇల్లందు పట్టణ పరిధిలో బుధవారం పాగి వెంకన్న కళాబృందం వారిచే స్విఫ్ట్ అవేర్నెస్ వారి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి స్వీప్ అవేర్నెస్ కార్యక్రమంలో భాగంగా గోవింద్ సెంటర్ నుండి కొత్త బస్టాండ్ నుండి పాత బస్టాండ్ మీదుగా జగదంబా సెంటర్ మీదుగా డిగ్రీ కళాశాలలో ఇల్లందు టౌన్ ఓటర్ల లను చైతన్య పరుచుట కొరకు ర్యాలీ నిర్వహించడమైనది. ఈ కార్యక్రమం లో నిర్వహించే పాత్రలు సన్నివేశాలు కేవలం ప్రజలను చైతన్యపరిచేందుకే తప్ప మరెవరిని కించపరచడం గాని ఎవరి మనసు నొప్పించేందుకు చేయడం లేదని ప్రతి ఒక్కరూ గమనించాలని కోరుతూ ఓటర్లు తమ ఓటు హక్కును నిరభ్యంతరముగా ఎవరి బలవంతం లేకుండా స్వేచ్ఛగా ఏ ప్రలోభానికి లొంగకుండా ఓటు హక్కును వినియోగించవలసిందిగా ఓటును తప్పనిసరిగా వినియోగించుకోవాల్సిందిగా ఓటర్లు తెలియపరచండైనది. ఓటు కోసం వివిధ రాజకీయ పార్టీల నాయకులు డబ్బు మందు చీరలు రకరకాల గిఫ్టులు బహుమతులు ఇలా అనేక రకాల ప్రలోభాలకు ఓటర్లను గురిచేసి గెలిచేంతవరకు దండాలు పెట్టి గెలిచిన తర్వాత మొహం కూడా చూపించరు. ఎందుకంటే వారి వద్ద నుండి ఎంతో కొంత సొమ్ము ముట్టజెప్పి ఓటు వేయించుకున్నందుకు నీవే వాళ్ళకి బానిసగా నిన్ను చూస్తారు. కాబట్టి ఓటును అమ్ముకోవద్దు అనే సారాంశాన్ని తెలియజేస్తూ పాగి వెంకన్న కళాబృందం గోవింద్ సెంటర్ పాత బస్టాండ్ డిగ్రీ కళాశాలలో తమదైన శైలిలో కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్నారు. కార్యక్రమానంతరం ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి మున్సిపల్ చైర్మన్, ఎంపీడీవో , సిడిపిఓ, ఏపిఎం, మెప్మా, ఆశ వర్కర్లు, అంగన్వాడీ వర్కర్లు. నోడల్ ఆఫీసర్ఆఫీసర్ స్వీప్ అవేర్నెస్ ప్రోగ్రాం అధికారి ఇమ్మానియేల్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ చైతన్యం కోసం అవగాహన కార్యక్రమాలు

డిపిఆర్ఓ
శీలం శ్రీనివాస్




**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 8 (మనంప్రతినిధి ):** ఓటర్లను చైతన్యపరచేందుకు కళాజాత బృందాల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు డిపిఆర్వో శీలం శ్రీనివాస్ తెలిపారు. బుధవారం కొత్తగూడెం తహసీల్దార్ కార్యాలయ పరిసరాలు, సింగరేణి హెడ్ ఆఫీస్, మున్సిపల్ కార్యాలయ పరిధి తదితర ప్రాంతాలాల్లో ఓటరు చైతన్య అవగాహన కళాజాత నిర్వహించినట్లు చెప్పారు. పోలింగ్ శాతాన్ని పెంచేందుకు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల ఆదేశాల మేరకు ఓటరు చైతన్య కళాజాత నిర్వహించినట్లు చెప్పారు. 2018 సంవత్సరంలో జిల్లాలో 166 పోలింగ్ కేంద్రాలలో తక్కువ శాతం పోలింగ్ నమోదు అయినందున అట్టి ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ఓటరు చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రతి ఒక్కరూ ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా పవిత్రమైన ఓటు హక్కును వినియోగించుకోవాలని, నూటికి నూరు శాతం ఓటింగ్ జరిగే విధంగా ప్రతి ఒక్కరు బాధ్యతగా ఓటు హక్కు వినియోగించుకోవాలని చెప్పారు. ఓటు హక్కు వినియోగంలో రాష్ట్ర స్థాయిలో మాన జిల్లాను ఆదర్శంగా నిలపాలని ఆయన చెప్పారు. పండుగ వాతావరణంలో ఓటింగ్ వినియోగించుకోవాలని చెప్పారు. ఈనెల 30వ తేదీన జరుగనున్న పోలింగ్ ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరుగుతుందని కళాకారుల బృందాల ద్వారా అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. కొంపెల్లి బాలకృష్ణ, అలవాల కృపానందం, మిట్టపల్లి నరేందర్, ముత్తవరం ధనలక్ష్మి, గుగులోత్ నీల, షేక్ కౌసర్ తదితరులు పాల్గొన్నారు.

# నాకు - అవకాశం ఇవ్వండి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా

బి.ఎస్.పి పార్టీ నియోజకవర్గ అభ్యర్థి బాదావత్ ప్రతాప్.

విద్య, వైద్యం, ఉపాధి కల్పన మెరుగుపడాలంటే బీఎస్పీ తోనే సాధ్యం. బాదావత్ ప్రతాప్ బీఎస్పీ ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జ్





**ఇల్లందు నవంబర్ 08 (మనం న్యూస్ ) :** ఇల్లందు పట్టణ పరిధిలో బిఎస్పి పార్టీ నియోజకవర్గ అభ్యర్థి బాధావత్ ప్రతాప్ ఆధ్వర్యంలో బుధవారం ఇల్లందు పట్టణ పరిధిలోని సుభాష్ నగర్, బుడగ జంగాల కాలనీ, కొత్త కాలనీ, పరదేశి బస్తి, హమాలీ బస్తి, స్టేషన్ బస్తి సత్యనారాయణపురం ప్రాంతాలలో ఎన్నికల ప్రచార%ళి%లో భాగంగా గడపగడపకు బీఎస్పీ ప్రగతి భవన్ కు ఆర్ఎస్పి అనే నినాదంతో ఇంటింటా తిరిగి ఏనుగు గుర్తు, బీఎస్పీ మేనిఫెస్టోను బహుజన సిద్ధాంతాన్ని తెలియజేస్తున్న ఇల్లందు నియోజకవర్గం బీఎస్పీ నాయకులు. బాదావత్ ప్రతాప్ . రానున్న ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదించి ఓట్లు వేస్తే నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలుపొంది నియోజకవర్గాన్ని అభివృద్ధి ప్రాంతంలో నడిపిస్తానని విద్యా వైద్యం ఉపాధి కల్పన అంశాలను మెరుగుపరుస్తానని ఓటర్లకు హామీ ఇస్తూ తన ప్రచారాన్ని కొనసాగించారు బాదావత్ ప్రతాప్. ఇల్లందు ఏజెన్సీ ప్రాంతం అవటం వల్ల అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంటుందని డిఎస్పి పార్టీ అభ్యర్థి అయిన నన్ను గెలిపిస్తే అభివృద్ధిని ఇల్లందు నియోజకవర్గ నడిబొడ్డున కూర్చో పెడతానని ఓటర్లకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జ్ బాదావత్ ప్రతాప్, జిల్లా కార్యదర్శి లేతకుల కాంతారావు, ఇల్లందు పట్టణ నాయకులు షేక్ అల్లా బకాష్, కాళ్ల చరణ్ సందీప్, మండల నాయకులు సాయి, శేఖర్,మంగిలాల్, కాశీరాం, శంకర్, వినోద్, నాగేశ్వరరావు, కాశిరం,రాజేష్ లోకేష్, కిరణ్, సాయి, రామారావు, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# అభిమానులకు ఆక్రోశం వద్దు : సున్నం నాగమణి



**ములకలపల్లి, నవంబర్ 8 ( మనం న్యూస్ ) :** అశ్వారావుపేట నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ తరఫున సున్నం నాగమణికి టిక్కెట్ రాలేదని కొంతమంది అభిమానులు అక్రోసంనికి గురై నాకు తెలియకుండా వాట్సాప్ గ్రూపులలో కాంగ్రెస్ పార్టీ పెద్దలపై రకరకాలు పోస్టులు పెట్టినారు. నన్ను క్షమించగలరు. నాకు తెలియకుండా ఎవరు తొందరపడి కాంగ్రెస్ పార్టీ పెద్దల మీద వాట్సాప్ గ్రూపులో ఏలాంటి పోస్టు పెట్టవద్దని విన్నవించుకుంటున్నాను. అశ్వారావుపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ ఆశించి....గత 17 సంవత్సరాలుగా పార్టీని కష్టకాలంలో ముందుకు నడిపించడంలో నాకు సహకరించిన మీ అందరిని ఆత్మీయంగా కలవాలని సమీక్షాసమావేశం మాదారం గ్రామంలో నా నివాసం లో నిర్వహించటం జరిగింది. 17 సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతూ , పార్టీని బలోపేతం చేస్తూ , కార్యకర్తలకు అండగా నిలబడి పార్టీలు మారకుండా ఉన్నాను. ఆస్తులు అమ్మి ,ఆరోగ్యం పాడు చేసుకుని కాంగ్రెస్ పార్టీని కాపాడుకుంటూ వచ్చాను. అశ్వారావుపేట నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు , జిల్లా నాయకులు, మండల కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ శ్రేయోభిలాషులు ఆదేశాలనుగుణంగా..!! తేది. 9-11-2023 న మధ్యాహ్నం 2.00 గంటలకు కాంగ్రెస్ పార్టీ తరఫున నామినేషన్ పత్రాలు వేయుచున్నాను. కావున మీరందరూ తప్పకుండా హాజరు కావలసిందిగా మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో దమ్మపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మద్ది శెట్టి సత్యప్రసాద్,ములకలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాండ్ర ప్రభాకరరావు, అన్నపురెడ్డిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వనమా గాంధీ, చంద్రుగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దారం గోవిందరెడ్డి, అశ్వారావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుమ్మ రాంబాబు, ములకలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బూరుగుపల్లి పద్మశ్రీ, అశ్వారావుపేట మండల కాంగ్రెస్ పార్టీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ముష్టిన శిరీష, జిల్లా కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు, ములకలపల్లి మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి అంజూమ్, ములకలపల్లి మండల కాంగ్రెస్ ఓబీసీ అధ్యక్షులు పుష్పాల హనుమంతరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ లోకి పాయం ముఖ్య అనుచరులు



**కరకగూడెం నవంబర్ 8 (మనం న్యూస్):** అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పినపాక మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పాయం. వెంకటేశ్వర్లు ప్రధాన అనుచరులు కొత్తగూడెం గ్రామనికి చెందిన గొగ్గలి. నారాయణ, పాయం. కోటేశ్వరరావు, శ్రీరంగపూరం గ్రామనికి చెందిన జవ్వాజి. సమ్మయ్య, జవ్వాజి. నారాయణ ఆయనతో పాటు కొంతమంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి వారకి ప్రభుత్వ విప్,పినపాక ఎమ్మెల్యే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావు బుధవారం పార్టీ కండువా కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలు,అలాగే నూతన మేనిఫెస్టోకి ఆకర్షితులై నేడు ప్రజలు,వివిధ హోదాలో ఉన్న వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, స్వచ్ఛందంగా బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అయన అన్నారు. అనంతరం పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు కు ఆకర్షితులమై స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నామని నేడు మరల బీఆర్ఎస్ పార్టీ ని అధికారంలోకి తీసుకురావడం కోసం తమ వంతు అహర్నిశలు కష్టపడి మరల ముచ్చటగా మూడోసారి రేగ కాంతారావు గారిని గెలిపించి బీఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తీసుకొస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు వివిధ హోదాలో ఉన్న నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 18 నామినేషన్లు

### జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల



**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 8 (మనంప్రతినిధి):** జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు జరుగుతున్న శాసనసభ ఎన్నికలకు సంబంధించి బుధవారం (18) నామినేషన్లు దాఖలయ్యాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. దాఖలైన నామినేషన్ల వివరాలను ఆమె వెల్లడించారు. పినపాక 110 (ఎస్టి )అసెంబ్లీ నియోజకవర్గం నుంచి రెండు నామినేషన్లు, ఇల్లందు 111 ( ఎస్టి ) నియోజకవర్గం నుంచి మూడు నామినేషన్స్, కొత్తగూడెం (117)జనరల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆరు, అశ్వరావుపేట 118 ( ఎస్టి ), నాలుగు, భద్రాచలం 119 ( ఎస్టి ) మూడు నామినేషన్లు సంబంధిత నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు స్వీకరించినట్లు ఆమె పేర్కొన్నారు. పినపాక అసెంబ్లీ నియోజకవర్గం -గుగులోత్ రమేష్, ( విద్యార్థుల రాజకీయ పార్టీ), కోడెం వెంకటేశ్వర్లు (స్వతంత్ర అభ్యర్థి), ఇల్లందు నియోజకవర్గం గుమ్మడ .అనురాధ ( స్వతంత్ర అభ్యర్థి), బాణోత్ మోహన్ జి (స్వతంత్ర అభ్యర్థి), బాణోత్ వెంకట్ ప్రవీణ్ కుమార్ నాయక్ (ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ), కొత్తగూడెం నియోజకవర్గం- కటుకొజ్వల నాగేశ్వరరావు ( స్వతంత్ర అభ్యర్థి), కొయ్యల సరిత ( స్వతంత్ర అభ్యర్థి ), సనప కోటేశ్వర రావు (స్వతంత్ర అభ్యర్థి), తల్లాడ వెంకటేశ్వర్లు (అలియన్స్ ఆఫ్ డెమొక్రటిక్ రిఫామ్స్ పార్టీ) ఎర్రా కామేశ్వర్ (బహుజన సమాజ్ పార్టీ ) కూనంనేని సాంబశివరావు (కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా) అజాం షేక్ (1)(స్వతంత్ర అభ్యర్థి). 118-అశ్వారావుపేట నియోజకవర్గం- వాసం. పోల్లయ్య (అబాద్ పార్టీ), పద్దం వెంకట రమణ (అలయెన్స్ ఆఫ్ డేమాక్రాటిక్ రిఫామ్స్ పార్టీ), జారే ఆదినారాయ (ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ),ఊకే రవి (గోడ్వాన దండకారణ్య పార్టి) 119 -భద్రాచలం నియోజకవర్గం - కుంజా ధర్మారావు ( భారతీయ జనతా పార్టీ), కుంజా సంతోష్ కుమార్ (భారతీయ జనతా పార్టీ ), కారం పుల్లయ్య, సిపిఐ (ఎం) నామినేషన్లు దాఖలు చేశారని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు.

## ఇల్లందు నియోజకవర్గంలో దాఖలైన నామినేషన్లు





**ఇల్లందు నవంబర్ 08 (మనం న్యూస్):** ఇల్లందు తాసిల్దార్ కార్యాలయంలో ఆర్ ఒ. జె. కాశయ్య. కు నియోజకవర్గ పరిధిలోని వివిధ పార్టీలకు చెందిన నియోజకవర్గ ఎమ్మెల్యేగా పోటీ చేయదలచిన అభ్యర్థుల వివరాలు. (1)ఇల్లందు నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి డాక్టర్ గుమ్మడి అనురాధ (పీహెచ్డీ) తండ్రి గుమ్మడి నరసయ్య( వయసు 38సం) టేకులగూడెం గ్రామం సింగరేణి మండలం. ఉస్మానియా యూనివర్సిటీ లా కాలేజీ వైస్ ప్రిన్సిపల్ (హెచ్ వై డి మొదటి నామినేషన్ దాఖలు చేశారు. 2. బాలోత్ మోహన్ జి తండ్రి పంతులు( వయస్సు 34సం,,) జగత్రావుపేట (ఎంపీటీసీ కాంగ్రెస్) విలేజ్ గ్రామపంచాయతీ బయ్యారం మండలం. ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. 3. ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థిగా బానోత్ వెంకట ప్రవీణ్ కుమార్ నాయక్. తండ్రి పేరు. లక్ష్మణ్ నాయక్.( వయస్సు 32సం,,) జడ్పిటిసి కామేపల్లి కాంగ్రెస్ పార్టీ గోవింద్రాల గ్రామం జిపి కామేపల్లి మండల నివాసి నామినేషన్ దాఖలు చేశారు.. అని ఆర్ వో జే కాశయ్య అధికారికంగా ప్రకటించారు.

## బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు





**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 8 (మనం ప్రతినిధి):** వైరా నియోజకవర్గ జూలూరుపాడు మండలంలో ఆర్ కె ఫంక్షన్ లో నందు బిఆర్ఎస్ పార్టీకి చెందిన సుమారు 11 వందల మంది మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మరియు వైరా నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మాలోతు రాందాస్ నాయక్ మరియు సొసైటీ చైర్మన్ లేళ్ల వెంకట్ రెడ్డి జూలూరుపాడు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్ వారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు జరిగాయి. పార్టీల్లో చేరినవారు ఎంపీటీసీలు ఇద్దరు: పాపకొల్లు స్వాతి, నర్సాపురం విజయ రాణి, సర్పంచులు ఐదుగురు: గుండ్లరేవు బోడ కైక, అన్నారుపాడు బానోతు పద్మ, సపావత్ మంగి బేతలపాడు గుగులోత్ రాందాస్, వినోబానగర్ భూక్య పద్మ, టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నున్న రంగారావు , పాపకొల్లు శివాలయం దేవాలయ కమిటీ చైర్మన్ కొదమూరు కోటేశ్వరరావు, కొమ్మినేని పాండురంగారావు, ఎస్టి సెల్ మండల అధ్యక్షుడు గుగులోతు ధర్మ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పణితి వెంకటేశ్వర్లు, మండల బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు గుగులోతు చంటి, మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఎస్కే మైబు, మాజీ మండల అధ్యక్షుడు చౌడం నరసింహారావు, రామిశెట్టి నాగేశ్వరరావు, రామిశెట్టి రాంబాబు,బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మాడుగుల నాగరాజు, తోట శీను, మదన్ లాల్ ముఖ్య అనుచరుడు రామిశెట్టి వీరయ్య,భారీ సంఖ్యలో యువకులు బిఆర్ఎస్ పార్టీ రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, బొర్రా రాజేశేఖర్, సీనియర్ నాయకులు ముత్తినేని రామయ్య , ఎంపిటిసి దుద్దుకూరి మధుసూదరావు, నర్వనేని పుల్లారావు, బొడ్డు కృష్ణయ్య, మాజీ ఎంపీపీ లాలు, దుద్దుకూరు సుమంత్, కాజా రమేష్, దుద్దుకూరి నరసింహారావు, పోతురాజు నాగరాజు, కుమార్, చిట్టిబాబు బానోతు లచ్చిరామ్, అల్లాడి లింగరావు, నరసింహారావు, ఉసికల వెంకటేశ్వర్లు, బండారి పుల్లారావు, చింత జగన్నాథం, చిలుకూరి కృష్ణయ్య, నున్న కృష్ణయ్య, గార్లపాటి నరసింహారావు, మిర్యాల వెంకన్న, మిరియాల కిరణ్, సాయిల కృష్ణయ్య, ఆంగోతు సైదయ్య,కంచర్ల సూర్య ప్రకాష్, గోగుల సత్యం, జవాది వీర రాఘవులు, బచ్చల నరసింహారావు, గుంటక నరసింహారావు, భూపతిరావు, అనిల్ కార్యకర్తలు వారి అభిమానులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అన్ని బంధులను రాబందుల్లా దోచుకున్నారు

- నీతిమాలిన పొత్తులతో ప్రజల ముందుకు ఎలా వస్తారు
- బీఎస్పి నియోజకవర్గ అభ్యర్థి యెర్రా కామేష్



**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 8 (మనంప్రతినిధి):** ప్రభుత్వం ప్రకటించిన దళిత బంధు, బీసీ బంధు లాంటి ప్రభుత్వ పథకాలను రాబందుల్లా దోచుకున్న అధికార పార్టీ నాయకులు ఏ ముఖం పెట్టుకొని ఓట్ల అడగడానికి వస్తున్నారని బీఎస్పి కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కామేష్ ప్రశ్నించారు.మన కొత్తగూడెం-మన కామేష్ కార్యక్రమంలో భాగంగా బుధవారం నియోజకవర్గ పరిధిలోని గరిమెళ్ళపాడు, లక్ష్మీదేవిపల్లి, కోమటిపల్లి, నిమ్మలగూడెం గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఒకవైపు పేదలకు అందాల్సిన ప్రభుత్వ పథకాలలో కమిషన్లు దండుకున్న బీఆర్ఎస్ పార్టీ ఒకవైపు,బీఆర్ఎస్ తో పొత్తుకు ఆశించి చివరి నిమిషంలో గెంటివేతకు గురైన సిపిఐ దిక్కులేక కాంగ్రెస్ తో ఒక్క ఎమ్మెల్యే సీటు కోసం పెట్టుకుందని అన్నారు.ఇలాంటి పార్టీలకు కనీసం ఓట్లు అడిగే నైతిక హక్కు కూడా లేదని అన్నారు.కేవలం పొత్తు పేరుతో వచ్చే వాళ్లంతా స్వార్థంతో పదవుల కోసం పాకులాడేవారని అన్నారు.పదవులను అడ్డం పెట్టుకొని అధికార పార్టీ నాయకులు అడ్డంగా దోచుకున్నారని ఆరోపించారు.ఒక మాజీ ఐపీఎస్ అధికారిగా బీఎస్పి రాష్ట్ర అధ్యక్షులుగా డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో పూర్తి క్రమశిక్షణతో ప్రజలకు కావాల్సిన కనీస అవసరాలనే మేనిఫెస్టోగా చేస్తూ నియోజకవర్గాలుగా ప్రజలకు కావలసిన హక్కుగా రావాల్సిన వాటిని పొందుపరుస్తూ మేనిఫెస్టో విడుదల చేసిందని అన్నారు.లోపాయికారి పోత్తుతో వచ్చే సిపిఐని ప్రజలు నమ్మరని అన్నారు.దళిత బంధు బీసీ మందు పేరుతో ఎమ్మెల్యే తనయుడు చేస్తున్న అరాచకాలను విజ్ఞులైన ఓటర్లు గుర్తించి కొత్తగూడెంకు స్వచ్ఛమైన పాలన అందించే బీఎస్పీ వైపే ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో తుంపురి రాజు,ఆంజనేయ శర్మ, అనిల్, భానుమతి, ముంతాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ స్వేచ్ఛ, న్యాయబద్ధ ఓటింగ్ కు కృషి చేయాలి



**ఖమ్మం, నవంబర్ 8(మనం న్యూస్):** ప్రతి ఒక్కరూ స్వేచ్ఛ, న్యాయబద్ధ ఓటింగ్ కు తమ వంతు కృషి చేయాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. బుధవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ధాన్య కొనుగోలు కేంద్ర బాధ్యులకు ఓటర్ హెల్ప్ లైన్, సి విజిల్ యాప్ లపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ధాన్య కొనుగోలు కేంద్ర బాధ్యులు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఓటర్ హెల్ప్ లైన్, సి విజిల్ యాప్ లపై అవగాహన పొందాలన్నారు. ధాన్యం అమ్మడానికి వచ్చే రైతులు, రైతుల సంబంధికులు, లోడింగ్ హమాలీల ఓటు ఎక్కడ ఉంది ఓటర్ హెల్ప్ లైన్ యాప్ లో పరిశీలించి, వారికి వివరించాలన్నారు. ఎన్నికల్లో డబ్బు, మద్యం, ప్రలోభాలకు గురికాకుండా, స్వేచ్ఛ, న్యాయబద్ధంగా ఓటు వేసేలా చైతన్యం తేవాలన్నారు. ఎన్నికల అక్రమాలకు, ఎన్నికల నియమావళి ఉల్లంఘనల సంబంధ ఫిర్యాదులు సి విజిల్ యాప్ ద్వారా చేయాలన్నారు. ప్రింటర్ పేరు, పబ్లిషర్ పేరు, ఎన్ని ప్రతులు తదితర వివరాలు లేని కరపత్రాలు, పోస్టర్లు, దేవాలయం, మసీదు, చర్చి ల్లో ప్రచారం, డబ్బు, మద్యం, బహుమతులు చీరెలు, కుక్కర్లు, గడియారాలు తదితర ఉచితాల పంపిణీ, మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రసంగాలు చేయడం, ఎన్నికల ప్రచార సందర్భంగా తక్షణ హామీలు ఇవ్వడం, ప్రచార సమయం దాటినా తర్వాత ప్రచారం తదితర ఫిర్యాదులన్నీ సి విజిల్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చన్నారు. సి విజిల్ యాప్ ద్వారా చేసే ఫిర్యాదుదారు వివరాలు తెలుపకుండా ఫిర్యాదు చేయవచ్చని ఆయన తెలిపారు. ఫిర్యాదు చేసిన 5 నిమిషాల్లో క్షేత్ర పరిశీలనకు అధికారిని పంపడం, 15 నిమిషాల లోపు అధికారులు సంఘటనా స్థలికి చేరుకోవడం, 30 మినిషాల్లో క్షేత్ర అధికారులు విచారించి, నివేదిక అందజేయడం, 50 మినిషాల్లో సంబంధిత ఆర్వో కి చర్యలకు చేరడం, వంద నిమిషాల్లోపు ఫిర్యాదుపై చర్యలు పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. నైతికతతో ఓటు వేయడం సామాజిక బాధ్యత అని ఆయన అన్నారు. కార్యక్రమంలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఓటర్ హెల్ప్ లైన్, సి విజిల్ యాప్ డౌన్లోడ్ చేయడం, వాటిని వాడడం పై జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు మదన్ గోపాల్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా సహకార అధికారిణి విజయకుమారి, ధాన్యం కొనుగోలు కేంద్రాల బాధ్యులు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లు భట్టి విక్రమార్కతో టిడిపి మండల కమిటీ సమావేశం



**బోనకల్, నవంబర్ 8( మనం న్యూస్ ):** అసెంబ్లీ ఎన్నికలలో మధిర నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు తెలుగుదేశం పార్టీ మద్దతు ఇవ్వాలని మల్లు భట్టి విక్రమార్క తెలుగుదేశం నాయకులను కోరారు. బుధవారం బోనకల్ మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి విచ్చేసిన మల్లు భట్టి విక్రమార్క ఈ ఎన్నికలలో తనకు మద్దతు తెలుపాలని కోరారు. తెలుగుదేశం పార్టీ కాంగ్రెస్ నాయకులతో సమన్వయ కమిటీ ఏర్పాటు చేసుకోవాలని, ఇరు పార్టీ నాయకులు కలిసి గ్రామాల్లో కార్యకర్తలను సమన్వయపరచుకుంటూ వెళ్లాలని సూచించారు. అనంతరం జిల్లా కార్యదర్శి సాదినేని హనుమంతరావు సాగర్ నీరు రాక మిరప తోటలు, వరి పంట, పత్తి పంటలు ఎండిపోయే దశలో ఉన్నాయని బట్టి విక్రమార్క దృష్టికి తీసుకొని రాగా వెంటనే ఎన్. ఎస్.పి. అధికారులకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యను త్వరగా పరిష్కారం అయ్యేలా చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, అన్ని గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం



**మధిర, నవంబర్ 8 (మనం న్యూస్ ):** మధిర నియోజకవర్గస్థాయి బిఎస్పి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన బీఎస్పీ పార్టీ మధిర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చెరుకుపల్లి శారద. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా రామ సహాయం మాధవి రెడ్డి నామినేషన్

**కూసుమంచి , నవంబర్ 8 ( మనం న్యూస్ ) :** కూసుమంచి మండలం పాలేరు గ్రామానికి చెందిన రామ సాయం మాధవి రెడ్డి కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా బుధవారం నాడు నామినేషన్ వేసినారు, ఈ మేరకు గురువారం నాడు తన నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి, కాంగ్రెస్ పార్టీకి తను చేసిన సేవలను , తన కుటుంబం చేసిన సేవలను తెలిపినారు, తరతరాల నుండి కాంగ్రెస్ పార్టీకి చేస్తున్న సేవలు గుర్తు చేశారు, పార్టీకి తాము చేస్తున్న సేవలను, అధిష్టానం కనీసం గుర్తించకుండా టికెట్ ఇస్తారని ఆశించిన మాకు బంగపాటు ఎదురైందని తమ ఆవేదన వ్యక్తం చేశారు, పార్టీ సభ్యత్వాల విషయంలో కానీ, కరోనా టైం లో కానీ , పార్టీ ఇచ్చిన ప్రతి కార్యక్రమంలో మేము చురుగ్గా పాల్గొంటున్నామని తెలిపారు, అధిష్టానం సీనియర్లను గుర్తించకపోవడం అన్యాయం అన్నారు, ప్రజల మద్దతుని , ప్రజల సపోర్ట్ తోనే తిరుగుబాటు అభ్యర్థిగా నామినేషన్ వేసి, వారి అభీష్టం మేరకే పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బండారుపల్లి శ్రీనివాస్, తిరుమలేష్, మధుసూదన్ రెడ్డి, ఎల్లవల కృష్ణయ్య ,ఎల్లావల లింగయ్య, అంజయ్య, వీరనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌ను వీడిన ఎంపిపి బొడ మంగీలాల్



**తిరుమలాయపాలెం నవంబర్ 8( మనం న్యూస్ ):** బిఆర్ఎస్ పార్టీలోని కొందరి నాయకుల ఏకపక్ష ధోరణితో అనేక సార్లు అవమానానికి గురయ్యామని వారి ఒంటెద్దు పోకడలే తమని కాంగ్రెస్ పార్టీ వైపు నడిపించాయని తిరుమలాయపాలెం ఎంపిపి బోడా మంగీలాల్ అన్నారు.మండలంలోని అధికార బీఆర్ఎస్ పార్టీకి చెందిన ముగ్గురు ఎంపిటిసిలు,ఇద్దరు సర్పంచులతో కలిసి బుధవారం ఆయన చావా శివరామకృష్ణ ఆధ్వర్యంలో పాలేరు అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా పొంగులేటి వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ లో కనీసం గౌరవం కూడా లేదని ప్రోటోకాల్ కూడా పాటించకుండా అడుగడునా అవమానించారనిఆవేదన వ్యక్తం చేశారు.అనేక కార్యక్రమాల్లో తమకు కనీస సమాచారం ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేశారని వాపోయారు. ఆత్మాభిమానం, ఆత్మగౌరవానికి మించింది మరొకటి లేదని మా పయనం కాంగ్రెస్ పార్టీ,పొంగులేటి శ్రినన్నతోనేనని ఆయన శపథంలో భాగస్వామ్యం అవుతామని కుండబద్ధలు కొట్టారు.రాహుల్ గాంధీ పాదయాత్రతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్న నమ్మకం కలిగిందని,పాలేరు అభివృద్ధిలో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి సాటి లేదని మంగీలాల్ స్పష్టం చేశారు. కొక్కిరేణి ఎంపిటిసిలు బుద్దా వంశీ కృష్ణ,గుగ్గిల్ల అంబేద్కర్,మహమ్మదా పురం సర్పంచ్ బొడపట్ల సునీత,మాజీ సర్పంచ్ నర్సయ్య అధికార బీఆర్ఎస్ పార్టీనీ వీడి కాంగ్రెస్ లో చేరారు.కాగా పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం కల్పించి గౌరవిస్తామని పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు.

### కాంగ్రెస్‌లో చేరిన ప్రజాప్రతినిధులు

మండలంలోని మహమ్మదాపురం, వేదుళ్ళచెరువు, తాళ్లచెరువు ఎంపిటిసిలు ఇస్లావత్ భద్ర రవి, భూక్య శాంత మోహన్, చుంచు వెంకటేశ్వర్లు, సోలిపురం, తిప్పారెడ్డి గూడెం సర్పంచులు హాలవత్ జ్యోతి, శ్రీను,వేల్పుల జయమ్మ వీరన్న వీరికి ముందు కాకరవాయి, కొక్కిరేణి ఎంపిటిసిలు బుద్దా వంశీ కృష్ణ,గుగ్గిల్ల అంబేద్కర్,మహమ్మదా పురం సర్పంచ్ బొడపట్ల సునీత,మాజీ సర్పంచ్ నర్సయ్య అధికార బీఆర్ఎస్ పార్టీనీ వీడి కాంగ్రెస్ లో చేరారు.కాగా పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం కల్పించి గౌరవిస్తామని పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు.

## రాజకీయాల్లో శాశ్వత శత్రువులు ఉండరు

పసుమర్తి చంద్రావు

బిఆర్ఎస్, టీడీపీ నుండి సొంతగూటికి

చేరిన పలు కుటుంబాలు



**కల్లూరు నవంబర్8(మనం న్యూస్):** సమాజంలో జరుగుతున్న పరిస్థితులను బట్టి, మనకు నచ్చిన నాయకుల ప్రభావం గానీ స్థానికంగా గ్రామాల అభివృద్ధి, నమ్ముకున్న కార్యకర్తల, ప్రజల అవసరాలను బట్టి వేరే పార్టీలోకి మారటం సహజమేనని గతంలో కాంగ్రెస్ లో నుండి బి ఆర్ ఎస్ లోకి వెళ్లానని స్థానిక మండల నాయకులు పసుమర్తి చంద్రావు అన్నారు. వీరాంజనేయ బ్రిక్స్ ప్లాంట్ ఆవరణంలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పలు కుటుంబాలు బిఆర్ఎస్, తెలుగుదేశం పలు పార్టీల నుండి కాంగ్రెస్లోకి వచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం కాంగ్రెస్లో వర్గ విభేదాలు ఉన్న మాట వాస్తవమేనని, కుటుంబంలో అన్నదమ్ముల తగాదా లాంటిదే ఈ విభేదాలని సమయం వస్తే మేమంతా ఒకటేనని ఏకతాటిపైకి వచ్చి పార్టీ గెలుపు కోసం పని చేస్తామని అన్నారు. ఉమ్మడి కుటుంబంలో చిన్న చిన్న తగాదాలు సహజమేనని అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు ప్రతిపక్ష పార్టీలన్నీటిని శత్రువులుగానే భావించామని అన్నారు. ప్రస్తుతం వారితో స్నేహాభావంతోనే ఉన్నాము. మా అభిమాన నాయకుల తుమ్మల నాగేశ్వరరావు పిలుపుమేరకు తెలుగుదేశం, బిఆర్ఎస్ లో చేరామని తెలిపారు. ప్రస్తుత రాజకీయాల పరిస్థితులదృష్ట్యా తుమ్మలతో పాటు సొంతగూటికి వచ్చామని అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న మట్టా రాగమయి ని గెలిపించుకోవలసిన అవసరం ఉందని అన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిని చూసి కాదని, హస్తం గుర్తుని చూసి ఓటెయ్యాలని సూచించారు .రాష్ట్ర స్థాయి నాయకులు తుమ్మల, పొంగులేటి పిలుపుమేరకు జిల్లాలో పదికి పది సీట్లు సాధించేలా కృషి చేయాలని అన్నారు. విదేశీ కబంధహస్తాల నుండి దేశాన్ని సాధించుకున్న ఘనత కాంగ్రెస్ దేనని తెలంగాణ ఇచ్చింది కాంగ్రెసే అని అన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి బహుమతిగా ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల నుండి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## కల్లూరులో పార్టీ కార్యాలయం ప్రారంభించిన మట్టా

నూతన పార్టీ కార్యాలయంలో రేవంత్ జన్మదిన వేడుకలు



**కల్లూరు నవంబర్8(మనం న్యూస్)** మండల కేంద్రంలోని పాత సురేష్ హాస్పిటల్ భవనంలో కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయాన్ని కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ప్రారంభించారు .పార్టీ కార్యకలాపాలకు, ముఖ్య కార్యకర్తల సమావేశాల అవసరాల నిమిత్తం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించినట్లు తెలిపారు .నూతన పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి 54వ జన్మదిన వేడుకలను కార్యకర్తల నడుమ కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం పార్టీ కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్తుపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ మట్టా రాగమయికి ఇవ్వడం, అందుకు సహకరించిన నాయకులకు రేవంత్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,రేణుకా చౌదరి, బట్టి విక్రమార్క లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మాపై నమ్మకంతో పార్టీ టిక్కెట్టు ఇచ్చిన కాంగ్రెస్ అధిష్టానానికి నియోజకవర్గంలో అందరి నాయకులను సమన్వయ పరుచుకుంటూ ,కాంగ్రెస్ ను గెలిపించే విధంగా కృషి చేస్తామని అన్నారు. కార్యకర్తలు నాయకుల మధ్య ఏమైనా చిన్నచిన్న విభేదాలు ఉంటే సర్దుబాటు చేసుకుని ముందుకు వెళ్తానని కార్యకర్తలకు, నాయకులకు సూచించారు. సమయం తక్కువగా ఉండటంతో ప్రచారంలో నిమగ్నం కావాలని కార్యకర్తలను కోరారు. అభ్యర్థిగా మట్టా రాగమయి నామినేషన్ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సకాలంలో వచ్చి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పసుమర్తి చంద్రావు ,తోటకూర శేషగిరిరావు, పోట్రూ సత్యం, ధారా రంగ(కాంగ్రెస్ రంగా), ఖమ్మం జిల్లా మైనార్టీ జనరల్ సెక్రెటరీ షేక్ బాజీ, మాజీ జెడ్పిటిసి కాసీమల్ల పురుషోత్తం ,బైర్ల కాంతారావు, బుక్య శివకుమార్,ఉబ్బన శ్రీనివాసరావు,భాగం ప్రభాకర్ చౌదరి, దామాల రాజు,దామాల సురేష్ బాబు,తురాబలి యాకుబ్ బలి,నల్లగట్ల కిషోర్, బొప్పెన శ్రీనాధ్, మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతుల కల్పనపై దృష్టి పెట్టాలి: కలెక్టర్



**మహబూబాబాద్, నవంబర్, 08(మనం ప్రతినిధి):** పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసిన పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక ఆదేశించారు. బుధవారం ఐ.డి.ఓ.సి.లోని కలెక్టర్ కార్యాలయ సమావేశమందిరంలో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసిన పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ... పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసిన పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. నీటి సమస్య ఉండకూడదని, రన్నింగ్ వాటర్ కనెక్షన్ ఉండి తీరాలన్నారు. పోలింగ్ కేంద్రంలో 2 ట్యూబ్ లైట్స్, వెబ్ కాస్టింగ్, సిసి కెమెరాల ఏర్పాటుకు 2 త్రి ప్లగ్ పిన్స్ ఏర్పాటు చేయాలన్నారు. వారంలోగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన మరుగుదొడ్ల నిర్మాణలు పూర్తి చేయాలన్నారు. ఎంపీడీవోలు ప్రతి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పరిశీలించాలని వసతుల కల్పనపై నివేదిక ఇవ్వాలన్నారు.గొల్లచెర్ల, లో చేపట్టిన ర్యాంపు నిర్మాణాలు వీల్ చైర్ కు అనుకూలంగా లేవని అధికారులు ప్రతి పోలింగ్ కేంద్రంలోని రాంపులను వీల్ చైర్ కు అనుకూలంగా ఉన్నది లేనిది పరిశీలించాలన్నారు.

## ముఖ్యనాయకత్వం అంత బిఆర్ఎస్ వైపే



**గార్ల, నవంబర్ 8(మనం న్యూస్):** గార్ల మండలంలో ముఖ్య నాయకత్వమంతా బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే హరిప్రియ వెంటనే ఉందని ఇల్లందు ఏఎంసి చైర్మన్ బానోత్ హరిసింగ్ నాయక్ అన్నారు. బుధవారం స్థానిక బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గార్ల మండల బిఆర్ఎస్ పార్టీ అద్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏనాడు కూడా బిఆర్ఎస్ పార్టీ అధికారిక కార్యక్రమాలలో పాల్గొనకుండా ఉండి ఇప్పుడు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ కండువ కప్పుకుంటున్నామనడం హస్య స్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. 2, 3 లక్షల ప్యాకేజీలకు అమ్ముడు పోయినంత మాత్రాన పార్టీకేమి నష్టంలేదని ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో చేరినోళ్ళు డిసెంబర్ 4 వ తారీఖున తప్పుచేశామని తలలు పట్టుకోవడం ఖాయమని అన్నారు. తన మన అన్న భేదం లేకుండా అందరికి పదువులు ఇచ్చి సమానంగా చూసుకున్న మంచి మనసున్న వ్యక్తి ఎమ్మెల్యే హరిప్రియని ఆయన అన్నారు. గిరిజన నియోజకవర్గంలో అనవసరంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రెచ్చగొడుతున్నారని పాలేరులో పొంగులేటిని పాతరేయకపోతే తన వంశం పేరు మార్చుకుంటానని సవాల్ చేశారు.ఈ పది సంవత్సరాలలో ఇల్లందు నియోజకవర్గంలో అభివృద్ధి ఒక విప్లవంలా జరిగిందని పల్లెనిద్రలో ప్రతి గడపతొక్కుతూ పూరిగుడిసెలలో పడుకొని ప్రజల సమస్యలను తెలుసుకొని ముఖ్యమంత్రి కెసిఆర్ కాడ కన్న బిడ్డల పోరాడి వారి సమస్యలను పరిష్కరించిన ఎమ్మెల్యే హరిప్రియ అని అన్నారు.గార్ల మండలంలోని ప్రతి పల్లెలో సిసి బిటి రోడ్లు వేసిన ఘనత ఒక్క హరిప్రియకే దక్కుతుందని ఎన్నో ఏండ్లుగా రాంపురం మద్దివంచ గ్రామాల ప్రజలు ఎదుర్కుంటున్న పాకాల ఏటిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి 15 కోట్ల రూపాయలను మంజూరు చేపించన ఏకైక ఎమ్మెల్యే హరిప్రియ అని ఆయన అన్నారు. గార్ల మండలంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో 8 వేల ఓట్లకు ఒక్క ఓటు తగ్గిన తాను రాజకీయాల నుండి తప్పుకుంటానని హరిసింగ్ నాయక్ అన్నారు. పానుగంటి రాధాకృష్ణ, వివిధ గ్రామ పంచాయతీల సర్పంచ్ లు, ఎంపిటీసిలు, గ్రామ శాఖ అద్యక్షులు కార్యదర్శులు పార్టీ అనుబంధ సంఘ నాయకులు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ నియోజకవర్గంలో ప్రధాన పార్టీల నామినేషన్లు



**మహబూబాబాద్ నవంబర్ : 08 (మనం న్యూస్):** మహబూబాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా వివిధ పార్టీల నుండి బుధవారం నామినేషన్లు దాఖలు చేశారు. న్యూ డెమోక్రసీ పార్టీ నుండి బట్టుబిన్నమ్మ నామినేషన్ దాఖలు చేయగా బిఆర్ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ నామినేషన్ వేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా డాక్టర్ భూక్య మురళి నాయక్ నామినేషన్ పత్రాలు అందజేశారు. బిజెపి పార్టీ నుండి జాటో తూసేన్ నాయక్ సతీమణి నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఇప్పటివరకు నామినేషన్ పత్రాలు అందజేసిన వారు మరో మారు 10వ తేదీన భారీ ఎత్తున ప్రజా బలాబలాలతో నామినేషన్ వేసేందుకు సిద్ధమవుతున్నారు. వీరి నామినేషన్ పత్రాలను మహబూబాబాద్ ఎన్నికల రిటర్నింగ్ అధికారిని అలివేలు పత్రాలను స్వీకరించారు.

## ముమ్మరంగా కొనసాగుతున్న నామినేషన్ల పర్వం



**మరిపెడ నవంబర్ 8(మనం న్యూస్):** మరిపెడ మండల కేంద్రంలో ఎన్నికల రి ట ర్నిం గ్ కార్యాలయంలో బుధవారం స్థానిక ఎమ్మెల్యే పదవులకు నామినేషన్లు జోరుగా కొనసాగాయి.మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండలం మంచతండాకు చెందిన స్థానిక ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్ బిఆర్ఎస్ పార్టీ నుండి మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం గ్యామ తండకు చెందిన భూక్య సంగీత బిజెపి పార్టీ నుండి మహబూబాబాదజిల్లా మరిపెడ మండలం అనే పురం గ్రామానికి చెందిన భూక్య గోపికృష్ణ ఇండిపెండెంట్, ఖమ్మం జిల్లా కామా పెల్లి మండలం లాల్య తండకు చెందిన ఆజ్మీర రత్న ఇండిపెండెంట్, మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం చిల్లంచర్ల గ్రామానికి చెందిన వాంకుడోత్ రవికుమార్ తెలంగాణ జాగిరి పార్టీ నుండి స్థానిక ఎమ్మెల్యే ఎన్నికల అధికారి నరసింహారావుకు నామినేషన్ పత్రాలను అందజేశారు. ఇప్పటివరకు ఎనిమిది నామినేషన్లు అందినట్లు వారు తెలిపారు. వారి వెంట అసిస్టెంట్ ఎన్నికల అధికారి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీకి బారీ షాక్

గార్ల మండలంలో బిఆర్ఎస్ నాయకుల మూకుమ్మడి రాజీనామాలు.

పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువ కప్పుకున్న నాయకులు




**మహబూబాబాద్ గార్ల నవంబర్ 8(మనం న్యూస్) :** ఎన్నికలు సమీపిస్తున్న తరణంలో ఇల్లందు నియోజకవర్గ గార్ల మండల బిఆర్ఎస్ పార్టీకి బారీ షాక్ తగిలింది. గార్ల మండలం పిఎసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ ఆద్వర్యంలో గార్ల మండల జడ్పిటిసి గార్ల మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ తోపాటు మరో ఐదు గ్రామ పంచాయతీల సర్పంచ్ లు ఇద్దరు ఎంపిటీసిలు 50 మంది వార్డు సభ్యులు 6గురు పిఎసిఎస్ డైరెక్టర్ లు 6 గురు మాజీ సర్పంచ్ లు వందల మంది బిఆర్ఎస్ కార్యకర్తలు పార్టీకి మూకుమ్మడిగా నాజీనామ చేశారు.బుధవారం పిఎసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ ఆద్వర్యంలో ప్రజాప్రతినిధులు కార్యకర్యలు ఉద్యమకారులు దాదాపు 85 వహనాలలో సుమారు 800 వందల మంది పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కోరం కనకయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారని వీరిని శ్రీనివాస్ రెడ్డి కోరం కనకయ్యలు పార్టీ కండువా కప్పి ఆహ్వానించినట్లు కాంగ్రెస్ గార్ల మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు ధనియాకుల రామారావు తెలిపారు. ఇల్లందు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోరం కనకయ్య గెలుపు దాదాపు ఖరారైనట్లేనని కాంగ్రెస్ గెలుపును ఇక ఎవ్వరూ ఆపలేరని ప్రజలు ముందుగానే నిర్ణయించుకున్నారని అన్నారు. మున్ముందు వివిధ పార్టీల నుండి పెద్ద ఎత్తున చేరికలు ఉండబోతున్నట్లు ఆయన తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ మోసపూరిత మాటలను నమ్మవద్దు...

### స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్





**మరిపెడ నవంబర్ 8(మనం న్యూస్):** రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తుండటంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలను మభ్యపెట్టటానికి మోసపూరిత వాగ్దానాలు మాయ మాటలు చెపుతారని ఓట్ల కోసం వచ్చి పోయే వలస పక్షులు లాంటి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జాటోతు రామచంద్రనాయక్ కు ప్రజలు ఓటేయొద్దని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం మున్సిపాలిటీ కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే రెడ్యా నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో మహబూబాబాద్ ఎంపీ మాలోతు కవిత, రాష్ట్ర బిఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నూకల నరేష్ రెడ్డి, రామసహాయం రంగారెడ్డి, ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు, తెలంగాణ రాష్ట్రాన్ని గత పాలకులు వివక్షత చూపుతూ! పరిపాలన కొనసాగించారన్నారు. గత తొమ్మిది సంవత్సరాలలో బీడు భూములుగా ఉన్న డోర్నకల్ నియోజకవర్గం కాళేశ్వరం జలాలతో సస్యశ్యామలంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెడుతున్న వివిధ సంక్షేమ పథకాలే టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు .ఓటర్లు స్థానికంగా ఉండి ప్రజలకు సేవ చేసే నాయకుడికి ఓట్లు వేయాలన్నారు. వలస పక్షులకు ఓట్లు వేస్తే అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ప్రథమ స్థానంలో ఉందన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు ,జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షుడు డిఎస్ రవిచంద్ర, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆర్ సత్యనారాయణ రెడ్డి, నియోజకవర్గంలోని ఆరు మండలాల జడ్పిటిసిలు, ఎంపీపీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యానికి మూలస్తంభం ఓటు హక్కు

## అందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి : కలెక్టర్



**ఖమ్మం, నవంబర్ 8(మనం బ్యూరో):** భారత రాజ్యాంగం ప్రతి పౌరునికి కల్పించిన ప్రాధమిక హక్కు ఓటు హక్కు అని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం కలెక్టర్ ఐటి హబ్ లో జరిగిన స్వీప్ కార్యక్రమంలో పాల్గొని, ఐటి ఉద్యోగులకు ఓటు ప్రాధాన్యత, సి విజిల్, ఓటర్ హెల్ప్ లైన్ యాప్ లపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటు హక్కు అనేది మన ప్రజాస్వామ్యానికి మూలస్తంభం అని, పౌరులు తమను ఎవరు పరిపాలించాలో, వారు ఎలా పరిపాలించబడతారో చెప్పడానికి వీలు కల్పిస్తుందని అన్నారు. ఓటు వేయగల సామర్థ్యం అనేది ఒక హక్కు మాత్రమే కాదు, బాధ్యత అని, ఎందుకంటే ఇది పౌరులందరి వాణిని వినిపించేలా, వారి ప్రయోజనాలకు ప్రభుత్వంలో ప్రాతినిధ్యం వహించేలా చేస్తుందని కలెక్టర్ తెలిపారు. ఓటు విలువైన ఆయుధమని, విలువైన ఓటును ప్రలోభాలకు గురై అమ్ముకోవద్దని, ఈ దిశగా చర్చ జరగాలని, కుటుంబీకులు, ఇరుగు పొరుగు, స్నేహితులు, గ్రామస్థుల్లో అవగాహన కల్పించి, చైతన్యం తెచ్చే బాధ్యత యువతపై ఉందని అన్నారు. ప్రజల చేత, ప్రజల కొరకు పనిచేసే ప్రజా ప్రభుత్వమే ప్రజాస్వామ్యమని ఆయన తెలిపారు. ఓటు హక్కు విషయంలో దేశంలోని ప్రతి ఒక్కరు సమానమని, అందరికి ఒకే ఓటు ఉంటుందని, అందరికి సమాన స్వేచ్ఛ, హక్కులు రాజ్యాంగం ప్రకారం వుంటాయని ఆయన అన్నారు. ఓటరు జాబితాలో ఓటు ఉందా లేదా ఓటర్ హెల్ప్ లైన్ యాప్ ద్వారా తెలుసుకోవాలని, ఓటు ఏ పోలింగ్ కేంద్రం, ఏ ప్రాంతంలోవుందో తెలుసుకోవాలని, తమదే కాక, తమ సంబంధికుల ఓట్ల విషయమై విచారణ చేయాలన్నారు. ఓటర్ జాబితాలో పేరు ఉండి, ఎపిక్ కార్డు రానివారు, వారి గుర్తింపు ధ్రువీకరణ చూపి ఓటు వేయవచ్చన్నారు. ఎన్నికల్లో ధన, ప్రలోభాల ప్రభావం లేకుండా, స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణలో యువత పాలుపంచుకోవాలన్నారు. ఎన్నికల్లో ధన, ప్రలోభాలు ఏవైనా దృష్టికి వస్తే సి విజిల్ యాప్ ద్వారా అధికారుల దృష్టికి తేవాలన్నారు. సి విజిల్ యాప్ ద్వారా చేసే ఫిర్యాదులో ఫిర్యాదుదారు ఫోన్ నెంబర్, వివరాలు లేకుండా ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఫిర్యాదుకు 20 నిమిషాల్లో అధికారులు చేరుకొని చర్యలు తీసుకుంటారని, 100 నిమిషాల్లో చర్యలు చేపట్టకపోతే, ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేరుకుంటుందని, సి విజిల్ యాప్ ద్వారా వచ్చిన ప్రతి ఫిర్యాదుకు అధికారులు జవాబుదారీతనం వహిస్తారని ఆయన అన్నారు. డబ్బు, బహుమతులు, మద్యం పంపిణీ, అనుమతి లేకుండా ప్రయివేటు ఆస్తులపై పోస్టర్లు, ప్రచారం, ఓటర్లకు బెదిరింపులు, రాత్రి 10 తర్వాత ప్రచారం తదితర వాటిపై సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చన్నారు. యువత ఓటు తప్పనిసరిగా వేయాలని, ఓటు వేసే సామాజిక బాధ్యతను ఎప్పటికి మరువకూడదని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఐటి ఉద్యోగులచే ఓటర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో స్వీప్ జిల్లా నోడల్ అధికారి కె. శ్రీరామ్, ఐటి ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# సువిధ యాప్ ద్వారా అనుమతులు : కలెక్టర్

## రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం



**ఖమ్మం, నవంబర్ 8(మనం బ్యూరో):** సువిధ యాప్ ద్వారా అనుమతులు ఇస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం నూతన కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇప్పటి వరకు సువిధ ద్వారా 424 అనుమతులు ఇచ్చినట్లు తెలిపారు. క్రొత్త ఓటరు నమోదు, మార్పులు చేర్పులకు వచ్చిన దరఖాస్తులు పరిశీలించి, క్షేత్రస్థాయి తనిఖీలు పూర్తిచేసి, రాజకీయ పార్టీల అభ్యంతరాలు ఉంటే స్వీకరించి, ఈ నెల 10 లోగా పరిష్కరిస్తామన్నారు. కొన్ని పోలింగ్ కేంద్రాల్లో పాఠశాలల పేర్లు తప్పుగా పడడంతో, పోలింగ్ కేంద్రాల పేర్లు మార్పుకు ప్రతిపాదనలు సమర్పిస్తున్నట్లు, ఇందులో అభ్యంతరాలు ఉంటే తెలుపాలన్నారు. ఇందులో ఖమ్మం నియోజకవర్గం నుండి పాండురంగాపురం, ఖానాపురం, కొత్తూరు, పాలేరు నియోజకవర్గం నుండి పెద్ద తాండ, బోద్య తాండ, నాయకన్ గూడెం, వైరా నియోజకవర్గం సమ్య తాండ, లావుడ్య తాండ, వెంకట్యా తాండ, చింతల తాండ, మధిర నియోజకవర్గం మత్కేపల్లి, పందిళ్ళపల్లి, రామకృష్ణాపురం, ఆళ్లపాడు గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. సత్తుపల్లి మండలం అయ్యగారిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రానికి 1728 మంది ఓటర్లు ఉండడంతో ఆక్జిలరి పోలింగ్ కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పిస్తున్నట్లు ఆయన అన్నారు. నామినేషన్ల స్వీకరణ విషయంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి నల్లమోతు తిరుమల రావు, బీజేపీ పార్టీ ప్రతినిధి జివిఎస్ఆర్ఏ. విద్యాసాగర్, సిపిఐ (ఎం) పార్టీ ప్రతినిధి నున్న నాగేశ్వరరావు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఏ. గోపాల్ రావు, టిడిపి పార్టీ ప్రతినిధి పాలడుగు టిఆర్ కృష్ణ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి, అరాచక, పోలీస్ రాజ్యం నడుస్తోంది..

(మొదటి పేజీ తరువాయి)



ప్రజా ప్రతినిధులు, పార్టీలు మనకొద్దని, భూబకాసురులను, అవినీతి పరులను,డ్రగ్స్ మాఫియాను అంతమొందించి, అభివృద్ధి, సంక్షేమ రాజ్యం కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిపెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను పకడ్బందీగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్, కార్పొరేటర్ కమర్తపు మురళి, వడ్డెబోయిన నరసింహారావు, వడ్డేబోయిన శ్రీనివాసరావు, కాలంగి కనకరాజు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు అభిమానులు, పాల్గొన్నారు.

**దివ్యాంగుల, ఎస్‌సిల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న తుమ్మల**

స్థానిక యస్సార్ కన్వెన్షన్ సెంటర్లో కాంగ్రెస్ జిల్లా నాయకులు తుంపాల కృష్ణమోహన్ ఆధ్వర్యంలో జరిగిన దివ్యాంగుల, ఎస్సీల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. దివ్యాంగులు అంటే ఆత్మ గౌరవంతో,ఆత్మ విశ్వాసంతో బ్రతికే వాళ్ళని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక వాళ్ళ గౌరవానికి లోటు లేకుండా చూస్తామని అన్నారు. అదే విధంగా దివ్యాంగులకు, ఎస్సీలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని, ఉద్యోగ నీయామకాల్లో వికలాంగుల కోటాను ఖచ్చితంగా అమలు చేస్తామని, వికలాంగులకు రావాల్సిన పెన్షన్ పెంచుతూ కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయాన్ని తూచా తప్పకుండా అమలు చేస్తామని అన్నారు. ప్రతి నెల ఒకటో తారీఖున పెన్షన్లు అందే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అంతే కాకుండా సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ప్రవేశం పెట్టిన ఎన్నికల మేనిపెస్టోలోని అరు గ్యారెంటీ స్కీములను దివ్యాంగులకు వర్తించేలా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకోండ రాధా కిషోర్,చోటా బాబా, దివ్యాంగుల సంఘం రాష్ట్ర నాయకులు ముత్తినేని వీరయ్య, జిల్లా వికలాంగుల సంఘం అధ్యక్షుడు కుంచం వుప్పలయ్య, కాంగ్రెస్ పార్టీ యస్సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు బొందయ్య, రెంటాల ప్రసాద్, ముఖ్య నాయకులు కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# ఖమ్మం చరిత్రలో ఇన్ని నిధులు ఎప్పుడైనా వచ్చాయా..

(మొదటి పేజీ తరువాయి)

స్వరూపమే మారిపోయిందన్నారు. ఇక్కడ జరగిన అభివృద్ధి ఇతర నగరాలకు మార్గదర్శకంగా నిలిచిందన్నారు. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల ఇదంత నేనే చేశానని ప్రజలకు నిస్సుగ్గుగా చెప్తున్నాడని, ఇక్కడ ఎవరు అభివృద్ధి చేశారో ప్రజలు గమనించాలని కోరారు. ఇక్కడ గెలవడం కోసం విష ప్రచారంకు తెరలేపి ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని విమర్శించారు. ఇలాంటి వలస వాదులకు ప్రజలు తగిన సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో ఇక్కడి ప్రజలు తుమ్మల ను తరిమికొట్టినా మళ్ళీ ఇక్కడికి వచ్చి కాంగ్రెస్ నుండి పోటీ చేస్తున్నాడని అన్నారు. మీరంతా మళ్లీ బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల సమనవయకర్త ఆర్‌జెసి కృష్ణ, డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం, టౌన్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, అమరగాని వెంకన్న, ఖమర్, పోట్ల రామనాథం, కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు, గౌతమ్ బాబా, వెంకటకృష్ణ, పోట్ల శ్రీకాంత్, అసిఫ్ అహ్మద్, బండ వెంకటేష్, కన్నం ప్రసన్న కృష్ణా, పిట్టల ప్రవీణ్, బొల్లేపల్లి విజయ్, రవీందర్ తదితరులు ఉన్నారు.

**శ్రీ గుంటి మల్లేశ్వర స్వామి దేవాలయంలో పూజలు**

ఖమ్మం నగరం త్రీ టౌన్ లోని శ్రీ గుంటి మల్లేశ్వర స్వామి దేవాలయాన్ని ఖమ్మం నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్నారు.

# ఇల్లందు బిఆర్ఎస్ కు బీటలు

శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువాలు కప్పుకోవడం విశేషం. నామినేషన్ల ప్రక్రియ పూర్తయ్యేసరికి నియోజకవర్గ పరిధిలోని టీఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలంతా పార్టీని వీడేందుకు సిద్ధపడి ఉన్నట్లు సమాచారం. ఇదే తరుణంలో ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మలపాడు వెంకటేశ్వరరావు తన అనుచరుల ఘనంతో టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోవడానికి సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. ముఖ్యంగా ఇల్లందు ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ భర్త హరి సింగ్ నాయక్ ఒంటెద్దు పోకడ నిర్ణయాలు పార్టీలో ఎవరిని ఇమిడేలా లేకుండా చేస్తున్నాయని, షాడో ఎమ్మెల్యేగా సొంత నిర్ణయాలు చేస్తూ సొంత లాభం తప్ప మరి ఎవరికి ప్రాధాన్యత ఇవ్వని వ్యవహార శైలి తో ఇమడలేక పార్టీ కి దూరమవుతున్నట్లు వారి అభిప్రాయాన్ని టీవీ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. అహంకార ధోరణి అజమాయిషి పెత్తనం చేస్తూ ఎవరికి ఎటువంటి సమాచారం లేకుండా తన నిర్ణయం శిరోధార్యంగా పార్టీలో మిగతా వారికి ఎటువంటి ప్రాధాన్యత ఇవ్వకుండా పోవడానికి నిరసిస్తూ పార్టీకి దూరమవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మరి కొద్ది రోజుల్లో ఎన్నికల సమయానికి మరికొందరు పార్టీని వీడే అవకాశం లేకపోలేదని హెచ్చరించారు. ఈ ఎన్నికల ప్రచారం లో గౌరారం పంచాయతీకి వస్తున్న ఎమ్మెల్యే ప్రస్తుత బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి హరిప్రియ కి,,,మేము అనగా గిరిజనేతర ప్రజలము మిమ్మల్ని కొన్ని ప్రశ్నలు అడగతలిచాము. మీరు అసెంబ్లీ సాక్షిగా మమ్మల్ని కనీసం వార్డ్ సభ్యులుగా కూడా ఎందుకు వద్దు అన్నారు, ఎన్నికల ముందు స్వయంగా మీరు గిరిజనులతో పాటు మాకు పోడు పట్టాలు ఇస్తాము అని ఆర్ ఓ ఎఫ్ ఆర్ సర్వే చేసి క్లెయిమ్ నంబర్. కూడా ఇచ్చి మమ్మల్ని ఆశ పెట్టారు కానీ మీరు ఒక్కరికి అయినా పట్టాలు ఇచ్చారా? ఇవ్వడం కాక మా తో అదనంగా ఎకరానికి ఎంతో కొంత ఖర్చు పెట్టించారు. ఎందుకు.. మేము వేసే ఓట్లు మీకు చెల్లుబాటు కావా.. అభివృద్ధి అంటే నాలుగు రోడ్లు(అవి కూడా నాణ్యత లేని )వేసి అభివృద్ధి అని చెప్పడమేనా? ఈ ప్రాంత ప్రజల జీవనదారం అయినా తులారం ప్రాజెక్టు కనీసం కాలువల పరిస్థితి పై మీరు ఏ ఒక్క రోజు అయినా పట్టించుకున్నారా?, కనీసం గృహ జ్యోతి లో పతకం లో అయినా ఏ లబ్ది చెందని వారికీ ఎందుకు గృహాలు మంజూరు చేయలేదు?, 6,2018 నుండి ఇప్పటి వరకు ఎంత మందికి ఎన్ని ఇండ్లు ఇచ్చారు, ఎందుకు ఇవ్వలేక పోయారు?7,2014 లో మొదలు పెట్టిన గొర్ల లోన్స్ ఎందుకు పూర్తి చేయలేక పోయారు, అని ఎమ్మెల్యే హరిప్రియను ప్రశ్నించారు. ఇదిలా ఉండగా ఇల్లందు మండల మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు వారి అనుచరులతో పాటు మహబూబాబాద్ జిల్లా గార్ల మండలంలో అధికార బిఆర్ఎస్ పార్టికి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు పెద్ద ఎత్తున సొసైటి చైర్మన్ దుర్గా ప్రసాద్ ఆద్వర్యంలో మూకుమ్మడి రాజీనామాలు సమర్పించారు. వారిలో సర్పంచ్లు సీతంపేట–బాణోత్ లావణ్య, గార్ల–ఆజ్మీరా బన్సీలాల్, ముల్కనూరు – వట్టం జానకీ, చిన కిష్టాపురం–గంగావత్ రుక్మిణి, పెద్ద కిష్టాపురం –కుంతి, బిఆర్ఎమ్ తండ–బాణోత్ ప్రవళిక, ఎంపిటిసిలు బట్టు నాగరాజు–శేరిపురం, బందంపల్లి సుగుణమ్మ–పోచారం, సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గ ప్రసాద్, మండల జెడ్పిటిసి జాటోత్ ఝాన్సీ, రైతు సహకార సంఘం సొసైటి డైరక్టర్లు శీలంశెట్టి ప్రవీణ్, పంతంగి సత్యనారాయన, వెంటకటేశ్వర్లు, ఆడపు వెంకటేశ్వర్లు, డేవిడ్, నాగెండ్ల రాములు, పసుపులేటి వెంకటేశ్వర్లు, ఎడమకంటి కమలమ్మ ,మండలంలోని వివిద గ్రామ పంచాయితీలకు చెందిన 50 మంది వార్డు సబ్యులు తదితరులు పార్టీని వీడినట్లు సొసైటి చైర్మన్ ఆద్వర్యంలో ప్రకటించారు. మండలంలో బిఆర్ఎస్ నాయకులు ప్రజాప్రతినిధులు సుమారుగా 80 కార్లల్లో ఖమ్మం బయలు దేరి పొంగులేటి శ్రీనివాసరెడ్డి , కోరం కనకయ్య ఆద్వర్యంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నట్లు వారు తెలిపారు